RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక : 57 | శనివారం 13. 6. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## అవినీతి నిరూపిస్తే దేనికైనా సిద్ధం

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- హరీశ్‌రావు అవగాహన లేకుండా మాట్లాడి తన స్థాయిని తానే తగ్గించుకుంటున్నారు
- నాణ్యత, పారదర్శకతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది



## కూటమి గెలుపు ఏపీ సమాజానికి మళ్లీ ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది

- జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 2024లో ప్రజలు భయాన్ని, అహంకారాన్ని తిరస్కరించారు.
- ప్రజలు మౌనంగా కనిపించినా అవసరం వచ్చినప్పుడు చరిత్రను మార్చగలరు



## మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు..

- రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ నేత
- పిటిషన్‌ను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం కొట్టివేసింది.
- తన క్లయింట్‌కు కోర్టు పంపింది ప్రాథమిక విచారణ నోటీసు మాత్రమేనని వెల్లడి



# కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా

## సీఎం రేవంత్



- ఆ కారణంతోనే పవన్ సభకు అనుమతివ్వలేదు
- మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా ర్యకర్తలా వ్యవహరించారు
- ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారు

దిల్లీ: తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. దిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో రేవంత్ మాట్లాడారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై ఆయన విమర్శలు చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సభకు హైదరాబాద్‌లో అనుమతి నిరాకరించిన అంశంపైనా సీఎం స్పందించారు.

### పవన్ కల్యాణ్‌కు తెలంగాణలో పూర్తి స్వేచ్ఛ ఉంది

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తనకు ఎలాంటి ఇబ్బంది లేదని, తెలంగాణలో ఎవరైనా రాజకీయాలు చేయవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ పర్యటనలు, శాంతిభద్రతలు మరియు మధ్యప్రదేశ్ ఎన్నికల పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జూన్ 2వ తేదీన తెలంగాణలో పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై స్పష్టత ఇచ్చారు. కేవలం శాంతి భద్రతలను పరిగణలోకి తీసుకుని మాత్రమే పోలీసులు ఆ నిర్ణయం తీసుకున్నారని, దీని వెనుక ఎలాంటి రాజకీయ కారణాలు లేవన్నారు. "తెలంగాణలో పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది. ఆయనకు నచ్చినట్లు ఆయన రాజకీయాలు చేసుకోవచ్చు.

# వంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు..! ఇంకా ఫ్యూచర్ సిటీ ఎంటీ?

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో కేటీఆర్ చిట్ చాట్**

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.
- ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలి
- బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో మీనాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు.
- రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక్ షీప్' (పార్టీ ద్రోహులు) ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు.
- రేవంత్ రెడ్డి ఊహల్లో బతుకుతున్నాడు..



## ఎల్‌నినోపై భారత వాతావరణ విభాగం హెచ్చరిక

- పసిఫిక్ మహాసముద్ర ఉపరితల నీటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి
- ఈ పరిణామం రాబోయే రోజుల్లో దేశీయ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ప్రమాదం



## 'నీ హిట్లర్ పాలన అంతం అవడం ఖాయం'

- మాజీ మంత్రి హరీశ్ రావు
- ఎంపీఆర్ గార్డెన్‌లో హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం
- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టాన్ని, త్యాగాలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు



## రాజ్యసభకు 24 మంది ఏకగ్రీవంగా ఎన్నిక..

- మొత్తం 27 స్థానాలకు నోటిఫికేషన్ వెలువడి ఎన్నిక
- అందులో 24 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు.
- వీరిలో 19 మంది బీజేపీ (ఎన్‌డీయే) అభ్యర్థులుకాగా, మిగతా ఐదుగురు కాంగ్రెస్ నుంచి గెలిచారు.
- కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మరోసారి ఎంపీగా గెలిచారు.






## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

- ఈ ఫలితాలను ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు విడుదల
- అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నంబర్‌ను ఎంటర్ చేసి ర్యాంక్ కార్డుని పొందొచ్చు.
- విశ్వవిద్యాలయాల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఐసెట్

## మరో దఫా దేశంలో బీజేపీదే అధికారం

- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు
- కాంగ్రెస్ పార్టీ అబద్దాలు అవినీతి పునాదుల మీద ఎదిగిన పార్టీ
- కాంగ్రెస్ ముక్త్ భారత్ ప్రజలు కోరుకుంటున్నారన్నారు.



## జనపనార సాగు అవగాహన కార్యక్రమంలో 'ప్రభుత్వ విప్'



**నకిరేకల్ : జూన్ 12 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ పట్టణంలో వినాయక బంకేట్ హాల్‌లో నిర్వహించిన జనపనార పంట సాగుపై అవగాహన కార్యక్రమం, విత్తనాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు లాభసాటి పంటల వైపు దృష్టి సారిస్తూ ప్రోత్సాహం అందిస్తుందన్నారు. అన్యధా ఫ్రూట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జనపనార విత్తనాలను అందజేయడమే కాకుండా రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తుందని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతం తగ్గుతోందని , సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. పంట మార్పిడి ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని , ప్రతి భూమి సుభావాన్ని అనుగుణంగా సరైన పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు .

## పాఠశాలల పునః ప్రారంభానికి సన్నాహక కార్యక్రమాలు





**తెల్లాపూర్ జూన్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్ పాఠశాలలో జూన్ 15న పాఠశాల పునఃప్రారంభాన్ని పురస్కరించుకుని శుక్రవారం సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మరుగుదొడ్లు, గ్రౌండ్, బెంచీలను శుభ్రపరిచారు. అలాగే కంప్యూటర్ ల్యాబ్, ఏటీఎల్ సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, డైనింగ్ హాల్‌ను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, టెక్స్ట్‌బుక్స్ పంపిణీ, టైమ్‌టేబుల్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సన్నాహక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట భాస్కర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని పాఠశాల ప్రారంభ ఏర్పాట్లపై చర్చించారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆర్డిఓ, తహసీల్దార్ లకు వినతి పత్రం అందజేత




**చౌటుప్పల్, జూన్ 12 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు మరియు మహిళ కార్మికులు నిరవధిక సమ్మె ఎనిమిదో రోజు శుక్రవారం మద్దతుగా ఐ ఎన్ టి యు సి నాయకులు, ఐఎన్టియుసి అనుబంధ సంఘం రాష్ట్ర నాయకులు మద్దతు ప్రకటించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తమ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసీల్దార్ వీరబాయ్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మికులు గుండాబోని రాములు, బొల్లమోని నరసింహ, చుక్క యాదయ్య, ఎర్రం శ్రీనివాస్, నెల్లికంటి నరసింహ, ఒగ్గు యాదయ్య, పిట్టల దుర్గయ్య, గజ్జల రాజు, నెగరికంటి సుక్కయ్య, సుభాన్ రెడ్డి ,వెంకటేశం, వీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్షిప్ డ్రైవ్

**ఆదిలాబాద్, జూన్:12(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆదిలాబాద్ జిల్లా బాధ్యులు కలెక్టర్ ఆదేశానుసారం యాపాలగూడ బెటాలియన్ లో సభ్యత్వం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గంగేశ్వర్ మాట్లాడుతూ సొసైటీ సేవలను వివరించారు.



అంతర్జాతీయ సంస్థ అయిన రెడ్ క్రాస్ సొసైటీ లో సభ్యత్వం తీసుకుని సేవాకార్యక్రమాల్లో పాల్గొనాలని బెటాలియన్ కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి తమ పోలీస్ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమం లో స్టేట్ కమిటీ మెంబర్ గూని విజయ్ బాబు, పాటరన్ మెంబర్ మేకల వెంకట్ స్వామి, ఎం సి మెంబర్ సామల ప్రశాంత్,సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి,కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వాణి కథనానికి స్పందన.. తుమ్మలవాగులో వ్యర్థాల తొలగింపు

**జూలూరుపాడు, జూన్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మండల పరిధిలోని పడమట నర్సాపురం, బేతాళపాడు గ్రామాల మధ్య ఉన్న తుమ్మలవాగులో ప్లాస్టిక్‌తో పాటు ఇతర వ్యర్థ పదార్థాలు పేరుకుపోయాయని తెలంగాణ వాణి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి నర్సాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ సంగం లక్ష్మీకుమారి వెంటనే స్పందించారు. కథనం వెలువడిన వెంటనే చర్యలు చేపట్టి, గురువారం అర్ధరాత్రి జేసీబీ సహాయంతో తుమ్మలవాగులో పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రత పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగం లక్ష్మీకుమారి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పదవిలో ఉన్నంతకాలం ప్రజాసేవకు అంకితమవుతానన్నారు. అలాగే నర్సాపురం గ్రామ పంచాయతీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి



అందజేస్తున్నామని, సీసీ రోడ్లు, వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు, బోర్‌వెల్లు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం కూడా అవసరమని ఆమె పేర్కొన్నారు.



తెలంగాణ వాణి

TELANGANA VANI TELUGU DAILY

**పర్యావరణ పరిరక్షణకు సవాల్‌గా తుమ్మలవాగు పరిస్థితి**

**జూలూరుపాడు, జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మండల పరిధిలోని పడమట నర్సాపురం, బేతాళపాడు గ్రామాల మధ్య ప్రవహిస్తున్న తుమ్మలవాగులో ప్లాస్టిక్‌తో పాటు ఇతర వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగులో పేరుకుపోయిన చెత్త నుంచి వెలువడుతున్న దుర్వాసన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాకపోకలకు కూడా అంతరాయం కలుగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై గతంలోనే తెలంగాణ వాణి దినపత్రికలో కథనం ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు, గ్రామ పాలకులు, ప్రజాప్రతినిధులు స్పందించలేదని వారు పేర్కొంటున్నారు. ఒకవైపు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరోవైపు బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోవడాన్ని నిర్లక్ష్యం చేయడం బాధాకరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తను తొలగించడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేకపోతే ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

epaper.telanganavanidaily.com
11 Jun 2026 - Page 4

## మునీర్ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మందమర్రి జూన్ 12 (తెలంగాణ వాణి విలేకరి)**
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత దివంగత ఎండి. మునీర్ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఈనెల 14 ఆదివారం రోజున స్థానిక సిఈఆర్‌క్లబ్‌లో నిర్వహించనున్నామని ఈ కార్యక్రమం లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మునీర్ మిత్రులు, శ్రేయోభిలాషులు జి. చందర్, వాసాల శంకర్ ఉప్పులేటి నరేష్ లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగిగా, జర్నలిస్టుగా ఈ ప్రాంత ప్రజల సమస్యల సాధన హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడు కలం యోధుడు మునీర్ అని తెలిపారు. నాలుగు దశాబ్దాల పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి వాటికి పరిష్కారం చూపిన ప్రజానేత అని పేర్కొన్నారు. దేశ ప్రగతి కోసం పకృతికి విరుద్ధంగా బొగ్గు



బావి లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను కళ్ళకు కట్టినట్టు వార్త కథనాలు రాసిన కలం యోధుడని చెప్పారు. విద్యార్థి దశ నుండి ప్రగతిశీల ప్రజాస్వామ్యం భావజాలంతో పనిచేసిన మునీర్ సమాజంలో ఒక దిక్సూచిగా మారాడని చెప్పారు. మందమర్రి కి ముఖచిత్రం మునీర్ అని మరణించేంతవరకు బొగ్గు బావులు అగ్గి రవ్వల వెలిగిన వ్యక్తి అని అన్నారు. ఆకలితో అలమటిస్తూ ఉన్న పేదల ఆకలి కోసం మట్టి తింటే మన్నే పరమాన్నం అనే శీర్షికను రాసి రాష్ట్రం దిగివచ్చేలా చేసిన జనం జర్నలిస్ట్ అని చెప్పారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు పోయేంతవరకు పని చేశాడని ఆయన జ్ఞాపకార్థం ఈ ప్రాంతానికి చేసిన ఆయన సేవలను మననం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పలువురు పత్రిక సంపాదకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి ప్రతిభా పురస్కారాలు



**చిగురుమామిడి జూన్ 12 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామంలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజూరాబాద్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్లో మండలంలో ప్రభుత్వ పాఠశాలలో గత పదవ తరగతి పరీక్షలో 500 కు పైగా మార్కులు సాధించిన 18 మంది విద్యార్థులకు కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా ట్రస్ట్ మెమెంటో , డిక్షనరీ అందించామని ట్రస్ట్ ఫౌండర డా.గంగిశెట్టి జగదీశ్వర్ తెలిపారు. వారు మాట్లాడుతూ దాదాపుగా 5 జిల్లాలో అన్ని మండలాల్లో దాదాపుగా 300 మంది విద్యార్థులకు మెమెంటోలు మరియు డిక్షనరీలు ట్రస్టు ద్వారా అందించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తిప్పారపు శ్రీనివాస్,స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భౌతికశాస్త్ర విభాగ నూతన అధిపతిగా డాక్టర్ జి. పద్మజ

**హనుమకొండ (కాకతీయ యూనివర్సిటీ) తెలంగాణ వాణి**
కాకతీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగ నూతన అధిపతిగా డాక్టర్ జి. పద్మజను రెండేళ్ల కాలానికి నియమిస్తూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె ప్రస్తుత విభాగాధిపతి డాక్టర్



మంజుల నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. డాక్టర్ జి. పద్మజ 2010లో కాకతీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. ప్రస్తుతం ఆమె అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా సేవలందిస్తున్నారు. గతంలో భౌతికశాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. డాక్టర్ పద్మజ పర్యవేక్షణలో ఇద్దరు పరిశోధకులు డాక్టరేట్ పట్టాలు పొందారు. పోస్ట్-డాక్టోరల్ ఫెలోగా యూరప్‌లోని పలు దేశాలు, చైనా, ఫ్రాన్స్‌లలో శాస్త్రీయ పరిశోధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పటివరకు 22 పరిశోధన పత్రాలు, రెండు పుస్తకాలను ప్రచురించగా, 25 జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలను సమర్పించారు. డాక్టర్ పద్మజ నియామకాన్ని విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జెసి విక్టర్

**నాగిరెడ్డిపేట మండలం జూన్ 12:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని చీనూరు గ్రామంలో శుక్రవారం రోజున అడిషనల్ కలెక్టర్ విక్టర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అకాల వర్షాలు పడుతున్నందుకు కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు . కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం వివరాలు నమోదు చేసుకున్నారు . కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న దాన్యం బస్తాలను వేగంగా రైస్ మిల్లు కు తరలించాలని అధికారులకు ఆదేశించారు . రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు . మండలంలోని కొనుగోలు కేంద్రా లను వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు



తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో బిక్షపతి , ఇతర శాఖల అధికారులు , సెంటర్ ఇంచార్జ్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సారంగపల్లి లో గుర్తుతెలియని వ్యక్తి అస్థిపంజరం లభ్యం

**మందమర్రి, జూన్ 12 ( తెలంగాణ వాణి విలేకరి)**
మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగపల్లి అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని పురుషుడి అస్థిపంజరం లభ్యమవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.?పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం సారంగపల్లి గ్రామానికి చెందిన మేకల కాపరి కేశవగేని బాలయ్య అనే వ్యక్తి శుక్రవారం ఉద యం 07 గంటల ప్రాంతం లో తన మేకలను



మేప డానికి సారంగపల్లి అటవీ లోపలికి వెళ్ళాడని తెలిపారు. ఆ సమయంలో అడవిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి, కేవలం అస్థి పంజరం రూపంలో పడి ఉండటాన్ని గమనించా డని,భయాందోళనకు గురైన బాలయ్య వెంటనే ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ బచ్చలి రాములు కు సమాచారం అందించ గా,?సర్పంచ్ ద్వారా విష యం తెలుసుకున్న సారంగపల్లి గ్రామ పంచా యతీ కార్యదర్శి (పంచాయతీ సెక్రటరీ) పుప్పాల సవ్య, సర్పంచ్, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించినట్లు తెలిపారు. అక్కడ కేవలం తల భాగం (పుర్రె), చేతు లు, కాళ్ళ ఎముకలు మాత్రమే మిగిలి ఉన్న అస్థిపంజరాన్ని గుర్తించా రని తెలిపారు. మృతదే హం పక్కన లేత నీలం రంగు ప్యాంటు, దానికి బెల్టు ధరించి ఉందని తెలిపారు. మృతదేహంపై చర్మం, మాంసం ఏమీ లేకుండా పూర్తిగా అస్థి పంజరంగా మారిపోవడంతో, అడవి జంతు వులు మృతదేహాన్ని తినివేసి ఉంటాయని భావిస్తున్నారని తెలిపారు.?ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శి పుప్పాల సవ్య మందమర్రి పోలీస్ స్టేషన్‌లో రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారని, ఈ మెరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, సదరు వ్యక్తి ఎవరు? ఎక్కడి నుండి వచ్చారు? అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మృతదేహం లభించిన ప్రాంతాన్ని క్లూస్ టీమ్, ఉన్నతాధికారులు సందర్శించి ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

## ఇష్టపడి చదవండి..లక్ష్యాన్ని సాధించండి...

- నాణ్యమైన విద్యకు చిరునామాగా ప్రభుత్వ విద్యాసంస్థలు.
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ

**పటాన్ చెరు, జూన్ 12, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇష్టపడి చదివి.. లక్ష్యాన్ని సాధించాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులకు నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ డిజిటల్ ప్యానెల్స్ ప్రారంభించారు.



అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజక వర్గంలో ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వంగరి అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**జగిత్యాల: జూన్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల పట్టణంలోని మోచి బజార్ లో షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గంగాధర్ అనే టేలర్ కు చెందిన ఇంట్లో నిల్వ ఉంచిన దాదాపు 60 కొత్త కుట్టు మిషన్లు కాలిపోయాయి. ప్రమాదంలో సుమారు 8 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని తెలుస్తోంది. సమాచారం అందిన వెంటనే జగిత్యాల అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ తో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. కాగా ప్రమాదానికి సంబంధించి విషయం తెలుసుకున్న జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి - శ్రీనివాస్, జగిత్యాల



మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ తదితరులు ప్రమాదానికి గురైన ఇంటిని పరిశీలించి బాధితునితో మాట్లాడారు

## 33/11 కెవి అకెనపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తు పనులు.

**అంతర్గాం మండల విద్యుత్ శాఖ ఏఈ ఆశ శంకర్.**



**పెద్దపల్లి, జూన్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల పరిధిలోని 33/11 కెవి అకెనపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో నిర్వహణ, మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు అంతర్గాం మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఆశ శంకర్ తెలిపారు. ఈ పనుల నేపథ్యంలో రేపు అనగా జూన్ 13న (రెండవ శనివారం) సాయంత్రం 4:00 గంటల నుండి 6:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సమయంలో అకెనపల్లి ఉపకేంద్రం పరిధిలోని పలు గ్రామాలు, ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని ముందుగానే గమనించి తమ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించుకోవాలని, విద్యుత్ శాఖ చేపడుతున్న నిర్వహణ పనులకు సహకరించాలని ఏఈ ఆశ శంకర్ విజ్ఞప్తి చేశారు. మరమ్మత్తు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు.

## ఇష్టపడి చదవండి..లక్ష్యాన్ని సాధించండి.

- **నాణ్యమైన విద్యకు చిరునామాగా ప్రభుత్వ విద్యాసంస్థలు.**
- **పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**
- **పటాన్ చెరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ**




**పటాన్ చెరు, జూన్ 12, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇష్టపడి చదివి.. లక్ష్యాన్ని సాధించాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులకు నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ డిజిటల్ ప్యానెల్స్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజక వర్గంలో ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వంగరి అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవార్డులు అందజేసిన డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్

**కే ఏ వి ఎస్ ప్రసాద్ రెడ్డి**



**సంగారెడ్డి: నారాయణఖేడ్, జూన్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సమస్త ప్రాణికోటి పరిరక్షణనే ధ్యేయంగా పర్యావరణం కోసం జన చైతన్యమే లక్ష్యంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనంలో విజేతలైన నారాయణ ఖేడ్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు వైష్ణవి,సహస్ర, నందిని, శ్రీరామ్, సాయి తేజ, జగదీష్ ల కు అవార్డులను సంగారెడ్డి జిల్లా కేంద్రం అటవీ శాఖ కార్యాలయంలో డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ కే ఏ వి ఎస్ ప్రసాద్ రెడ్డి అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ పరిరక్షణ పట్ల నారాయణ ఖేడ్ పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విద్యార్థులలో సృజనాత్మక మరియు పర్యావరణం పట్ల అవగాహన కలిగించడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండి చెట్ల పెంపకం కోసం కృషి చేయాలి అన్నారు . ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి అనురాధ, హెచ్ఎం మన్మధ్ కిషోర్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య , ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లు కృష్ణ గౌడ్, సంజీవ్, ,వనజ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఎన్నికలపై కోర్టులో కీలక పిటిషన్: పాక నవీన్ బాబు



**హైదరాబాద్ (తెలంగాణ వాణి)జూన్ 12:**
తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం లో ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర మరియు జిల్లా స్థాయి ఎన్నికలను నిలిపివేయాలని కోరుతూ న్యాయవాది పాక నవీన్ బాబు సిటీ సివిల్ కోర్టు హైదరాబాద్ లో న్యా 31/2026 పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ ఓంకారం సంతోష్ రాజు తరఫున ఈ పిటిషన్ వేయగా, విచారణ జరగనుంది.సంఘంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తూ పిటిషన్‌లో కీలక విషయాలను తెలిపారు. సంఘ నియమావళికి బైల ప్రకారం విరుద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నారని,అంతేకాకుండా, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటులో ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులను సభ్యులుగా చేర్చుకుని, వారినే అధ్యక్షులుగా ఎన్నుకోవడం ద్వారా భారీ అక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భట్రాజు సంఘం నిబంధనల ప్రకారం జిల్లాకే చెందిన సభ్యులు మాత్రమే ఆ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేయాల్సి ఉండగా, ఇతర జిల్లా వారిని ఎన్నుకోవడం హోదా హక్కుల ఉల్లంఘన అని న్యాయవాది పాక నవీన్ బాబు తెలిపారు.ఈ నేపథ్యంలో, అక్రమాలకు తావు లేకుండా ప్రస్తుత ఎన్నికల ప్రక్రియను వెంటనే ఆపాలని సమగ్ర విచారణ జరపాలని కోర్టును కోరారు

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశాం

- **అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు**
- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, జూన్, 12(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మీడియా సమావేశం నిర్వహించి యాసంగి ధాన్యం కొనుగోళ్లు, మొక్కజొన్న కొనుగోళ్లు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), మట్టి రవాణా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల (ఏటీసీ) ప్రవేశాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వంద శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో 59,342 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసి రూ.1,031 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించామని చెప్పారు. రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే 93 శాతం చెల్లింపులు పూర్తిచేసినట్లు తెలిపారు.గత పదేళ్లలో ఇదే అత్యధిక వరి కొనుగోలు అని పేర్కొంటూ, 2024-25 యాసంగి సీజన్‌లో 4.01 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరగగా, ఈసారి 4.35 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నట్లు తెలిపారు.సీఎంఆర్ బియ్యం సరఫరాలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 2024-25 ఖరీఫ్‌లో 100 శాతం, రబీలో 95 శాతం, 2025-26 ఖరీఫ్‌లో 39 శాతం, రబీలో 8 శాతం సీఎంఆర్ డెలివరీ పూర్తయినట్లు పేర్కొన్నారు.
ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు డిఫాల్ట్‌లో ఉన్న 10 రైస్ మిల్లులకు బకాయిలు చెల్లించి, బ్యాంకు గ్యారంటీ సమర్పించిన అనంతరం మాత్రమే ధాన్యం కేటాయించినట్లు తెలిపారు.ధాన్యం రవాణాకు రోజుకు సుమారు 600 వాహనాలను వినియోగించామని, మొత్తం 1.15 కోట్ల గన్నీ సంచులు ఉపయోగించినట్లు తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లుల్లో 6.90 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉండగా, అవసరాన్ని బట్టి ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, కుమురంభీం ఆసిఫాబాద్, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో కూడా అదనపు నిల్వ స్థలాన్ని వినియోగించినట్లు తెలిపారు. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో 18,191 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, తొమ్మిది కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 26 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రూ.63.40 కోట్ల విలువైన మొక్కజొన్న కొనుగోలు చేయగా, ఇప్పటికే రూ.14.84 కోట్ల చెల్లింపులు చేసినట్లు చెప్పారు. మొక్కజొన్న నిల్వ కోసం 29 వేల మెట్రిక్ టన్నుల స్థలాన్ని గుర్తించామని తెలిపారు.
రికార్డు స్థాయిలో కొనుగోళ్లు జరిగినప్పటికీ పలు సవాళ్లు ఎదురయ్యాయని కలెక్టర్ తెలిపారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల కారణంగా హమాలీల కొరత, అదే సమయంలో యూరియా నిల్వలు రావడం, ఎఫ్‌సీఐ గోదాముల్లో కార్మికుల కొరత వంటి సమస్యలను అధిగమించి కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. రైతులకు ఎక్కడా కోతలు పడకుండా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.మంథని ప్రాంతంలో మహారాష్ట్ర నుంచి వచ్చిన మూడు లారీలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సంబంధిత కొనుగోలు కేంద్రాలపై విచారణ కొనసాగుతోందని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. తదుపరి నుంచి ఆయా కేంద్రాల్లో మార్పులు చేపడతామని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కొత్త ప్రక్రియ కాదని, 2002లో చివరిసారిగా నిర్వహించగా ప్రస్తుతం స్వాతంత్ర్యం అనంతరం ఎనిమిదోసారి ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఓటర్లలో సుమారు 80 శాతం మందిని 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని, ఇంకా 1.80 లక్షల మంది ఓటర్ల వివరాల పరిశీలన మిగిలి ఉందన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు సేకరిస్తారని, అవసరమైన ఆధారాలను జతచేసి సమర్పించాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి బుధవారం ఈఆర్వో స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తూ మొత్తం ప్రక్రియను పారదర్శకంగా కొనసాగిస్తున్నామని చెప్పారు.
జిల్లాలో ఇటుక బట్టీలకు ఎనిమిది చెరువుల నుంచి 13,250 ట్రిప్పుల మట్టి రవాణాకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా వసూలు చేసిన రుసుమును ఆయా ప్రాంతాల అభివృద్ధి పనులకు వినియోగిస్తామని చెప్పారు. రైతులు వ్యవసాయ అవసరాల కోసం ఉచితంగా మట్టిని వినియోగించుకోవచ్చని తెలిపారు. మట్టి దుర్వినియోగం జరగకుండా పటిష్టమైన వ్యవస్థను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లిలో 72 ఎకరాల ప్రభుత్వ భూమిని, నరసింగాపూర్‌లో 48 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విముక్తం చేసినట్లు తెలిపారు. ముత్తారం ప్రాంతంలో కూడా భూముల స్వాధీనం కోసం చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎవరూ ఆక్రమించవద్దని, ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని హెచ్చరించారు. పెద్దపల్లి, రామగుండం ఏటీసీలలో ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు జూన్ 30 చివరి తేదీగా నిర్ణయించినట్లు చెప్పారు. గతంలో ఈ కోర్సుల ద్వారా అనేక మంది విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు పొందారని తెలిపారు. మంథనిలో మరో ఏటీసీకి అనుమతి లభించిందని, భూమి కేటాయింపు పూర్తై త్వరలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అయ్యాక సమాజసేవకే ప్రాధాన్యత

- **టిఫిన్ బైఠక్ లో రేకొండ స్కూల్ క్లీన్ పై చర్చ..**
- **కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్..**

**చిగురుమామిడి జూన్ 12 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,చిగురుమామిడి: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. “స్వచ్ఛ పాఠశాల” కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి పాఠశాల ఆవరణలో “టిఫిన్ బైఠక్” నిర్వహించారు. అక్కడికి వచ్చిన గ్రామస్తులు,కార్యకర్తలంతా తమ వెంట సద్ది తెచ్చుకుని రాగా బండి సంజయ్ సైతం స్వయంగా ఇంటి నుండి తెచ్చుకున్న టిఫిన్ క్యారియన్ ఓపెన్ చేసి వారితో కలిసి అల్పాహారం తిన్నారు.ఈ సందర్భంగా రేకొండ స్కూల్ తరగతులను శుభ్రం చేసే అంశంపై చర్చించారు.పేదల చదువుల నిలయమైన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటూ శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని,అందులో భాగంగా మోదీ పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరారు.ఈనెల 16న ప్రతి గ్రామంలో పిల్లలంతా బడిలో చేరాలంటూ... ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఎంపీ అయ్యాక తాను సమాజసేవకే ప్రాధాన్యతనిస్తున్నానని వెల్లడించారు. ఈ సందర్భంగా స్కూల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థులకు డైనింగ్ సౌకర్యం లేదని,పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల సమస్య ఉందని ఈ సందర్భంగా టీచర్లు తెలిపారు.సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల డైనింగ్ కోసం రూ.5లక్షల సాయం చేస్తానని హామీ ఇచ్చారు.అట్లాగే ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి, కుల సంఘాల భవన నిర్మాణానికి రూ.20లక్షల సాయం చేస్తానని తెలిపారు.తొలి విడతగా రూ.10లక్షలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం స్కూల్ లోని తరగతి గదులతోపాటు డైనింగ్ హాలును కూడా సందర్శించారు .స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు.టెన్త్ అత్యధిక మార్కులు సాధించిన రేకొండ స్కూల్ విద్యార్థులను అభినందించడంతోపాటు వారితో కలిసి ఫోటో దిగారు.ఈసారి కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థుందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటించారు.మోదీ పాలనా విజయాల బుక్ లెట్లను ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కు అందించారు.మోదీ 12ఏళ్ల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు టిఫిన్ బైటాక్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్,జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,శక్తి కేంద్రం ఇంచార్జ్ గందె చిరంజీవి,గునుకుల పల్లె సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి,ఉపసర్పంచ్ బిల్లా సంతోష్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్,నాయకులు పడాల శ్రీనివాస్ గౌడ్,అచ్చ రవీందర్,భీమర లక్ష్మణ్,వార్డు సభ్యులు చెంచల నాగరాజు సౌజన్య,కారంపురి తార వెంకటేశ్వర్లు, బిజెపి యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు సంగేమ్ అజయ్ ,కాసాని సతీష్ యాదవ్,దుడ్డేల నరేష్,గొపగొని శ్రీనివాస్,కలువల సంపత్ రెడ్డి,ముంజ వెంకన్న,పెండ్యాల రాజేందర్,అప్పల శ్రీనివాస్,ఎరుకొండ తిరుపతి, శ్రీమంతుల వెంకటస్వామి,నీల భూమయ్య,చాడ అనిల్ రెడ్డి,అరిగెల రాజేందర్,గంద్రత్ అనిల్,అరిగెల రాజయ్య,విలాసాగరం వినోద్,నక్క కేశవ్,కట్కోజుల ప్రశాంత్,దాసరి సాగర్ రెడ్డి,గంద్రతి రామయ్య,కాసాని సతీష్ యాదవ్,తిప్పారపు శ్రీనివాస్,కయ్యం రజనీకాంత్,సిద్దెంకి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కుల మీద

- **ఆకాశం అంటుతున్న గ్యాస్, పెట్రోల్ , డీజిల్ , నిత్యవసర సరుకులు ధరలు**
- **సాగుభూమి, కనీస వేతనాల సాధన కోసం వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలి.**

**కొమురవెల్లి.జూన్.12(తెలంగాణ వాణి ప్రతినిధి)**
మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కుల మీద దాడి తీవ్ర తరం చేసిందని, వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు నిరంతర పెరుగుదలతో నిత్యవసర సరుకుల ధరలు బగ్గుమంటున్నాయని ధరలను నియంత్రణ చేయడంలో కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ అన్నారు సాగు భూములు ఇండ్ల స్థలాలు కనీస వేతనాల కోసం రాష్ట్రవ్యాప్తమైన ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలలో పిలుపునిచ్చారు మహాసభలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వంద రోజులు పని గ్యారెంటీ వేస్తూ యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబి జి రామ్ జి చట్టాన్ని తెచ్చి పేదల పొట్ట కొట్టిందని అన్నారు. కొత్త చట్టంలో 125 రోజులు పని దినాలు పెంచి నిధులు ఇచ్చే బాధ్యతను అండి తప్పుకుండా అన్నారు గతంలో 90 శాతం ఇచ్చిన నిధులు ఇప్పుడు 60 శాతం మాత్రమే ఇస్తాం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలనడం పని కల్పించే బాధ్యత నుండి తప్పుకోవడమే అన్నారు వ్యవసాయ సీజన్ లో 60 రోజులు పనిని బ్లాక్ చేయడం కనీస వేతనాల అమలు గురించి లేకపోవడం రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అన్నారు పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ ఎస్ ఐ ఆర్ పేరుతో పౌరుల పౌరసత్వాన్ని నిర్ణయించాలని ప్రయత్నం చేయడం ఆర్ఎస్ఎస్ బిజెపి ఎజెండాలో భాగమే అన్నారు మతం పేరుతో హిందూ ముస్లిం క్రిస్టియన్ ల మధ్య విభజన తెచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందన్నారు దొడ్డి దారిన తెస్తున్న విద్యుత్ సంస్కరణల చట్టం ఉచిత విద్యుత్తు ఎసర పెట్టే ప్రమాదం ఉంది అన్నారు కార్మిక హక్కులను హరించటంలో భాగమే లేబర్ కోడ్స్ తెచ్చిందని చెప్పారు దేశవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు , ప్రవేటు ఆసుపత్రుల ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తేవాలని కోరారు దేశానికి సంపద సృష్టిస్తూ ప్రజల ఆకలి తీరుస్తున్న వ్యవసాయ కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ




కార్మికుల వేతనాలు పెరగటం లేదన్నారు. అభివృద్ధి పేరుతో గ్రామీణ ప్రాంతాలలో యాంత్రికరణ వచ్చిన తర్వాత ఉపాధి కూలీలకు పని దొరకని పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయంపై ఆధారపడ్డ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగంలో పని లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి 12000, కౌలు రైతులకు 15000, మహిళలకు 2500, తులం బంగారం , పట్టణ పేదలకు ఉపాధి పని విస్తరణ 150 రోజుల పని దినాలు కల్పన , నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన అర్హులైన పేదలందరికీ 250 చదరపు గజాల ఇండ్ల స్థలం ఇందిరమ్మ ఇండ్లు, 4000 పింఛన్ల పెంపు వంటి హామీ నేటికీ అమలు లేదన్నారు.జిల్లా మహాసభల ప్రారంభ సూచికంగా సంఘం జెండాను సీనియర్ నాయకులు సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ఆవిష్కరించారు. సిద్దిపేట పేట జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా కార్యకలాపాల రిపోర్టును సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ మహాసభలో కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా నాయకులు తాడూరి రవీందర్, పండుగ బాలమని, శాతరాసి శ్రీనివాస్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నాయకులు బండకింది అరుణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాటోజు రవీంద్ర చారి, పొట్టేళ్ల స్వామి, ఉల్లంపల్లి సాయిలు, తాడూరి కవిత, బోయని మల్లేశం, బాలకృష్ణ, రవీందర్, నర్సింహులు జిల్లా నలుమూలల నుండి ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ఆహ్వానం

**ధర్మారం జూన్ 12 (తెలంగాణ వాణి )**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక పద్ధతిన ఉపాధ్యాయుల ఖాళీల పోస్టుల భర్తీకి ఆహ్వానిస్తున్నట్టు స్థానిక ప్రిన్సిపల్ ఈ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరం కొరకు ఖాళీగా ఉన్న హౌఆర్లి బేసెడ్ (హెచ్ బి టి ) తాత్కాలిక పద్ధతిలో ఉపాధ్యాయుల కొరకు సంబంధిత సబ్జెక్టుల వారిగా అర్హులైన అభ్యర్థుల నుండి డెమో తో పాటు ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.6 వ తరగతి నుండి 12వ తరగతి బోధించుటకు తెలుగు హిందీ, ఇంగ్లీష్, సివిక్స్ (పొలిటికల్ సైన్స్), పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హతలు సంబంధిత సబ్జెక్టులో పిజీ ఉత్తీర్ణులై ఉండి బిఈడి చేసి ఉండాలని ఇంగ్లీష్ ప్రావీణ్యం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ఖాళీల భర్తీకై స్థానిక ఆదర్శ పాఠశాలలో ఈనెల 15 ఉదయం 10 గంటలకు డెమో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు బయోడేటా విద్యార్హతలు ఎక్స్పీరియన్స్ తో డెమో ఇంటర్వ్యూలకు హాజరు కాగలరని కోరారు. ధర్మారం మండలం తో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగులు ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఉపాధ్యాయ వ్యక్తిగత నైపుణ్యతతోనే ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ప్రిన్సిపల్ తెలిపారు.

## మామిడి తోటలో మత్తు ఫ్యాక్టరీ.

హైదరాబాద్ శివారు అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని ఓ మామిడి తోటలో అత్యంత రహస్యంగా నడుస్తున్న డ్రగ్స్ ఫ్యాక్టరీని తెలంగాణ నార్కోటిక్స్ పోలీస్ విభాగం ఈగల్ ఫోర్స్ గుట్టురట్టు చేసింది. దశాబ్దకాలంగా పోలీసుల కళ్లుగప్పుతూ అంతర్జాతీయ ముఠాతో కలిసి డ్రగ్స్ సామ్రాజ్యాన్ని ఏలుతున్న ఓ మోస్ట్ వాంటెడ్ నేరస్థుడిని, అతడి అనుచరుడిని అరెస్ట్ చేసింది. నిందితుల నుంచి రూ. 50 లక్షల విలువైన 750 గ్రాముల మెఫెడ్రోన్ డ్రగ్‌తో పాటు, ఫ్యాక్టరీలో ఉన్న మరో రూ. 50 లక్షల విలువైన తయారీ యంత్రాలు, కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు, ఎల్బీనగర్ క్లూస్ టీమ్‌తో కలిసి ఈగల్ ఫోర్స్ బృందాలు పక్కా సమాచారంతో ఈ మెరుపుదాడి చేశాయి. సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన ప్రధాన నిందితుడు కీసరి మత్స్యగిరి (38), యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరుకు చెందిన నిమ్మల నరేష్ (38) కలిసి ఓ ఐ-20 కారులో డ్రగ్స్ తరలిస్తుండగా.. బాటసింగారం రోడ్డులోని శివాజీ మహరాజ్ విగ్రహం సమీపంలో పట్టుకున్నారు.



## కటికనపల్లిలో మధ్యాహ్న భోజన కార్యక్రమం..

### నూతన విద్యా సంవత్సరం సన్నద్ధతపై సమీక్ష సమావేశం

**ధర్మారం: జూన్ 12 (తెలంగాణ వాణి )**

ధర్మారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కటికనపల్లిలో కాంప్లెక్స్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ హాజరయ్యారు. సమావేశంలో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు. అనంతరం జెడ్పిహెచ్ఎస్ కటికనపల్లి ఎండిఎం ఇన్చార్జి ఎండి జహంగీర్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఎండిఎం లో తీసుకోవలసిన అంశాల గురించి వివరించారు. సమర్థవంతంగా అమలు చేయడం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం పరిశుభ్రత ప్రమాణాలను పాటించడం వంటశాలల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఎంఈఓ పోతూ ప్రభాకర్ మాట్లాడుతూ 2026- 27 విద్య సంవత్సరానికి సంబంధించిన సన్నద్ధత, విద్యార్థుల నమోదు పాఠ్యపుస్తకాల పంపిణీ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి విద్య ప్రమాణాల మెరుగుదల ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలుపై వివరించారు. విద్యార్థుల శ్రేయస్సు జ్ఞాన్యమైన విద్య పాఠశాలల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. నూతన విద్యా సంవత్సరం విజయవంతంగా ప్రారంభమయ్యేలా అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. జెడ్పిహెచ్ఎస్ కొత్తూరు హెచ్ఎం సత్యం మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు, సిఆర్పి బట్టు కుమారస్వామి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వద్దు- పర్యావరణం ముద్దు

**---15 రోజుల గడువు, ఆ తర్వాత రూ.5వేలు జరిమానా**



**రాయికల్: జూన్ 12(తెలంగాణ వాణి):**

గ్రామ పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ప్రకటించారు.గ్రామంలోని కిరాణం,చికెన్ షాపులతో పాటు అన్ని వ్యాపార సంస్థల్లో ప్లాస్టిక్ కవర్లు విని ఓయోగించరాదని ఆదేశించారు.ఈ మేరకు వ్యాపారులకు 15 రోజుల గడువు విధించారు. గడువులోగా ప్రత్యామ్నాయ కవర్లు వాడకానికి మారాలని సూచించారు.15 రోజుల గడువు తర్వాత ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు అమ్మినా, వినియోగించినా రూ. 5,000 జరిమానా విధించబడుతుందని ఆయన హెచ్చరించారు.పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గ్రామస్తులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్,కార్యదర్శి రాజేష్,గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్,కారోబార్ కిషోర్ పాల్గొని వ్యాపారులకు అవగాహన కల్పించారు.

## ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య

**సంగారెడ్డి: నారాయణఖేడ్ జూన్ 12 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన జి ,కృష్ణ(35) తన పిల్లలను నీటిలో తోసేసి, తాను ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది, వివరాల్లోకి వెళితే అతనికి భార్య, కొడుకు రక్షిత్ ( 8) కూతురు అనన్య (6) ఉన్నారు, కృష్ణ ఏ పని పాట లేకుండా మద్యం సేవిస్తూ కుటుంబాన్ని పట్టించుకునే వాడు కాదు, సొంత గ్రామంలో బతుక లేక కుటుంబంలో సహా హైదరాబాద్ వలస వెళ్లాడు, అక్కడ కూడా భార్య మాత్రమే పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేది, గురువారం కృష్ణ తన ఇద్దరు పిల్లలను తీసుకొని కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వద్దకు వెళ్లాడు కృష్ణ పిల్లలిద్దరికీ బిర్యాని తినిపించి ఒడ్డున వాళ్లతో ఆడుకున్నాడు, అనంతరం బోట్ లోచెరువు మధ్యలోకి తీసుకువెళ్లి కొడుకు రక్షిత్ (8) కూతురు అనన్య (6) లను నీటిలోకి తోసివేసితండ్రి కృష్ణ 35 ఆత్మహత్య చేసుకున్నాడు, ఒడ్డున ద్విచక్ర వాహనం చూసిన ఇతరులు నిజాంసాగర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వాహనం ఆధారంగా మృతుల వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు, పోలీసులు మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చాప్టకేలో గ్రామ సచివాలయ నిర్మాణానికి ఎంపీడీఓ కు వినతి పత్రం

**గ్రామ సర్పంచ్ శివాజీరావు,**



**సంగారెడ్డి,కంగ్టి,జూన్ 12,( తెలంగాణ వాణి ప్రతినిధి )**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని చాప్ట కే,గ్రామ సచివాలయం నిర్మాణానికి శుక్రవారం మండల ప్రజా అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మణ్,ను వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సుపరిపాలన కొరకై గ్రామసభలు నిర్వర్తించడానికి గ్రామ సచివాలయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గ్రామానికి సంబంధించిన సభలు సమావేశాలు నిర్వహించాలంటే స్థానిక పాఠశాలలో నిర్వహించడం జరుగు తుందని అన్నారు.గ్రామ అభివృద్ధి సభలు సమావేశాలు పాఠశాలలో నిర్వహించడంతో అక్కడ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉపాధ్యాయులకు, అంతరాయం కలుగుతుందని అన్నారు.ఇట్టి విషయాన్ని పై అధికారులు స్పందించి సదుపాయాలతో కూడిన విశాలమైన గ్రామ సచివాలయాన్ని నిర్మించడానికి అనుమతులతో పాటు, ఆర్థిక బడ్జెట్ను అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్,బి శ్రీకాంత్,కె శ్రీనివాస్,ఎం సంతోష్,ఎం సంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

# దుబాయిలో 'బుర్జీల్' ప్రతినిధులను కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

- రోడ్డు ప్రమాద బాధితులకు భారీ సహాయం ప్రకటించిన డాక్టర్. షంషీర్ వయలిల్ ను హైదరాబాద్ కు ఆహ్వానించిన ఎమ్మెల్యే
- మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష దిర్హంలు (రూ. 26 లక్షలు) సహాయం



జగిత్యాల: ఇటీవల దుబాయిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురు కార్మికులు, గాయపడిన తొమ్మిది మందికి 10 లక్షల దిర్హంలు (రూ. 2.60 కోట్లు) మానవతా సహాయ ప్యాకేజీ ప్రకటించిన యూఏఈ కి చెందిన బుర్జీల్ హోల్డింగ్స్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త, బిలియనీర్ డాక్టర్ షంషీర్ వయలిల్ కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ షంషీర్ వయలిల్ అందుబాటులో లేనందున, ఆయన కంపెనీ ప్రతినిధులు ఎ. విజయ కుమార్, అహ్మద్ బిన్ సులేమాన్, ఎం. ఉన్ని కృష్ణన్, డాక్టర్. పంకజ్ కుమార్ భట్ లను శుక్రవారం దుబాయిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్ కొట్టాల సత్యం గౌడ్, దుబాయి లోని తెలంగాణ సామాజిక కార్యకర్తలు జువ్వాడి శ్రీనివాస రావు, శామ్యూల్ దామెర, సలావుద్దీన్, ఎస్వి రెడ్డి, ద్యాగతి మహిపాల్ యాదవ్,సుతారి సత్యనారాయణ, కోరెపు మల్లేష్, ఎమ్మెల్యే పిఎ ముత్యం శంకర్ తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం, షంషీర్ వయలిల్ తో సహా 'బుర్జీల్' ప్రతినిధులను హైదరాబాద్ కు ఆహ్వానించారు. సీఎం ఏ. రేవంత్ రెడ్డి సమక్షంలో మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేద్దామని ప్రతిపాదించారు. ప్రమాదంలో మృతిచెందిన ఏడుగురిలో, ముగ్గురు జగిత్యాల జిల్లాకు చెందిన వారున్నారు. ఒక్కొక్కరికి లక్ష దిర్హంలు (రూ. 26 లక్షలు) చొప్పున ఆర్థిక సహాయం అందనున్నది. గాయపడిన తొమ్మిది మందికి వైద్య చికిత్స, పునరావాసం, ప్రభావిత కుటుంబాల పిల్లల విద్య కోసం కూడా సహాయం చేస్తారు. అంతకు ముందు రోజు ఎమ్మెల్యే దుబాయి లోని భారత రాయబార కార్యాల యాన్ని సందర్శించి కాన్సులేట్ అధికారులను కలుసుకున్నారు. మృతదేహాల తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని రాషేద్ ఆసుపత్రిలో పరామర్శిం చారు. కాగా ఎమ్మెల్యే పర్యటనను దుబాయి లోని సామాజిక కార్యకర్తలు గుండెల్లి నర్సింలు, సుతారి సత్యనారాయణ, హైదరా బాద్ నుంచి ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి లు సమన్వయం చేశారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టండి
- నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి కావాల్సిందే
- పాలకవర్గం సభ్యులు, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించండి
- ఇస్నాపూర్ డంప్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం
- ఐదు మున్సిపాలిటీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై సమీక్ష
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, జూన్ 12, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో ఇటీవల శంకుస్థాపన చేసిన 75 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిషనర్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో ప్రతి మున్సిపాలిటీలో చేపట్టిన 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల పరిధిలో 50 శాతం పనులు ప్రారంభమ య్యాయని, మిగిలిన పనులు అతి త్వరలో ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలో టెండర్లు పొందిన కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కావడంలేదని చైర్మన్ జనార్ధన్, కమిషనర్ నాగేందర్ తెలిపారు. టెండర్లు పొంది, పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లు అందరినీ బ్లాక్ లిస్ట్ లో పెట్టడంతో పాటు, తిరిగి టెండర్లు రీ కాల్ చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. గడ్డ పోతారం పరిధిలో మొత్తం 15 పనులకు శంకు స్థాపన చేయగా.. వచ్చే వారంలో అన్ని పనులు ప్రారంభ మవుతా యని కమిషనర్ తాన్య తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని, నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలకు జవాబుదారిగా పని చేసినప్పుడే అధికారులు, ప్రజా ప్రతినిధులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఇస్నాపూర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడతామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. అతి త్వరలో మున్సిపల్ పరిధిలో 10 ఎకరాలు కేటాయించి, బయో మైనింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి మున్సిపల్ పరిధిలో పది కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సంయుక్తంగా నిధులు అందించనున్నాయని.. ఇందుకు సంబంధించి ఆయా మున్సిపల్ పాలకవర్గాలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మున్సిపల్ పాలకవర్గం సభ్యులు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసు కుంటూ వారి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు సుమలత, ప్రమీల, సుష్మ, కుమార్ గౌడ్, జనార్ధన్, వైస్ చైర్మన్లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహేందర్ గౌడ్, కమిషనర్లు వెంకట కిషన్, అజయ్ రెడ్డి, తాన్య, దశరథ్, నరేందర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులను అక్టోబర్ 2 నాటికి పూర్తి చేయాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్.**

**హుస్నాబాద్ జూన్ 12 (తెలంగాణ వాణి ఆర్ సి)**



హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి పెండింగ్ పనుల పురోగతిపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.జాతీయ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి వచ్చే అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, వచ్చే 100 రోజులను లక్ష్యంగా పెట్టుకుని పనులను పూర్తి చేయాలని సూచించారు.రోడ్డుప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన సూచిక బోర్డులు," వాచ్చరిక సంకేతాలు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే జాతీయ రహదారికి ఇరువైపులా పచ్చదనం పెంపొందించేందుకు అటవీ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని విస్తృత స్థాయిలో మొక్కలునాటేకార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల పురోగతిపై ప్రతి వారం వారీగా నివేదికలు సమర్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ నేషనల్ హైవేస్ అథారిటీ అధికారుల ను ఆదేశించారు. పనుల నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నేషనల్ హైవేస్అథారిటీ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వాటర్ లాగింగ్ పాయింట్లు మల్కాం చెరువు తనిఖీచేసిన జోనల్ కమిషనర్

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్ 12(తెలంగాణ వాణి విలేకరి)**

శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని వాటర్ లాగింగ్ పాయింట్లు, మల్కాం చెరువును జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఉప కమిషనర్, ఇంజనీరింగ్, హైడ్రా,సాగునీటి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులు, డ్రైనేజీ ప్రవాహ మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాకాలంలో తుఫాను నీటి నిల్వ సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు.వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి వరద ఉపశమన చర్యలను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## నైపుణ్యాభివృద్ధిపై గీతం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

**పటాన్ చెరు, జూన్ 12, (తెలంగాణ వాణి రిపోర్టర్):**



నైపుణ్యాభివృద్ధి, కెరీర్ అభివృద్ధి, పరిశ్రమకు సంసిద్ధత, ప్రపంచ ఉన్నత విద్యపై అవగాహనను విద్యార్థులలో పెంపొందించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 'జూన్ 2026 సెషన్ సిరీస్' పేరిట ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ విషయాన్ని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ)లోని శిక్షణ, మార్గదర్శకత్వం వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ శుక్రవారం విడుదల చేసి ఒక ప్రకటనలో వెల్లడించారు. విజయవంతమైన పూర్వ విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు, విభిన్న రంగాలకు చెందిన నిపుణులతో గీతం విద్యార్థులను అనుసంధానించడంలో టీఎంసీజీ వేదిక కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ పరస్పర సంభాషణల ద్వారా, విద్యార్థులు తరగతి గది అభ్యాసానికి తోడ్పడే ఆచరణాత్మక అంతర్దృష్టులను పొందుతారని, ఇవి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విజయవంతమైన కెరీర్ల కోసం వారిని సిద్ధం చేస్తారని వివరించారు. 'జూన్ 2026 సెషన్ సిరీస్'లో, ప్రముఖ పూర్వ విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు వర్ధమాన కెరీర్ అవకాశాలు, విదేశాలలో ఉన్నత విద్య, కృత్రిమ మేధస్సు (ఏఐ), ప్రొడక్ట్ మేనేజ్ మెంట్, డేటా అనలిటిక్స్ వంటి అంశాలపై తమ అభిప్రాయాలను, నైపుణ్యాన్ని గీతం విద్యార్థులతో పంచుకుంటారని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగా, జూన్ 11న, 'సరిహద్దులకు ఆవల: అమెరికాలో కృత్రిమ మేధస్సు అధ్యయన ప్రయాణం' అనే అంశంపై యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటి మాస్టర్స్ విద్యార్థిని శ్రీజ నల్లమోతు ప్రసంగిస్తారని తెలిపారు. జూన్ 12న, 'సరిహద్దులకు ఆవల: విదేశాలలో ఉన్నత విద్యకు మీ ప్రయాణం' అనే అంశంపై యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎట్ డల్లాస్ పట్టభద్రుడు హార్దిక్ మల్లిచెట్టి ఉపన్యసిస్తారన్నారు. జూన్ 14న, 'ఉత్పత్తి సంబంధిత పాత్రలను' గ్లోబల్ డేటా పీఎల్సీ ప్రొడక్ట్ అనలిస్ట్ వంశిక సాయి బొత్స పరిచయం చేస్తారని వెల్లడించారు. జూన్ 15న, 'యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్ కు ప్రయాణం' అనే అంశంపై అక్కడి రీసెర్చ్ అసిస్టెంట్ ఆకాంక్ష గోవిందరాజు వివరిస్తారన్నారు. జూన్ 21న, 'డేటా అనలిటిక్స్ భవిష్యత్తును నడిపించడం: కృత్రిమ మేధస్సు, నైపుణ్యాలు, కెరీర్' అనే అంశంపై ఎంఎస్డీ డేటా సైన్స్ మేనేజర్ సమీక్ష నిమ్జే ఉపన్యసిస్తారని తెలిపారు. జూన్ 23న, 'విదేశాలలో ఉన్నత విద్యలో చేరడానికి సరైన సమయాన్ని విశ్లేషించడం'పై నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీ మాస్టర్స్ విద్యార్థిని ఎన్.శ్రేయారెడ్డి సలహాలిస్తారన్నారు. జూన్ 26న, 'స్పష్టతతో, లక్ష్యంతో విదేశాలలో ఎలా చదువుకోవాలి' అనే అంశంపై పోలాండ్ లోని కోజ్మిన్స్కి విశ్వవిద్యాలయం మాస్టర్స్ విద్యార్థి సాయిరామ్ నాగేష్ మార్గదర్శనం చేస్తారని తెలియజేశారు. వీటి ముఖ్య ఉద్దేశం, విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ పోకడలను అర్థం చేసుకోవడం, ప్రపంచవ్యాప్త విద్యావకాశాలను అన్వేషించడం, విదేశాలలో పనిచేస్తున్న, చదువుతున్న పూర్వ విద్యార్థుల నుంచి లోతైన అవగాహనను పొందడం, వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో విజయవంతమైన వృత్తి జీవితానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో సహాయపడటమని డాక్టర్ రోజీనా వివరించారు. ఆయా సెషన్లలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని, వక్తలతో సంభాషించాలని, అలాగే తమ విద్య, వృత్తి జీవితాల గురించి సరైన నిర్ణయాలు తీసుకోవాలని డాక్టర్ మాథ్యూ విద్యార్థులను ప్రోత్సహించారు. "విద్యార్థులు అనుసరించాలనుకుంటున్న మార్గంలో ఇప్పటికే విజయవంతంగా పయనించిన వ్యక్తుల నుంచి నేర్చుకోవడానికి ప్రతి సెషన్ ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఈరోజు తీసుకునే నిర్ణయాలే రేపటి అవకాశాలను తీర్చిదిద్దుతాయి" అని ఆమె అన్నారు. ఇప్పటివరకు టీఎంసీజీ వివిధ రంగాలలో 149 నైపుణ్యాభివృద్ధి సెషన్లను విజయవంతంగా నిర్వహించిందని, తద్వారా వందలాది విద్యార్థులకు మార్గదర్శనం, పరిశ్రమ అనుభవం, ఉన్నత విద్యపై అవగాహన కలిగినట్టు డాక్టర్ రోజీనా మాథ్యూ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నానకరామ్ గూడ లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్12 (తెలంగాణ వాణి విలేఖరి )**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నానకరామ్ గూడ లోధా బస్తీలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో , పూడిక పేరుకుపోవడం వంటి సమస్యలపై బుధవారం బాలకృష్ణ దేవరకొండ లోధా బస్తీ గల్లీల్లో పర్యటించి స్థానికుల నుండి సమస్యలను విన్నారు. వెంటనే జలమండలి డీ జీ ఎం ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రానున్న వర్షాకాలం మూలంగా అన్ని నాళాల్లో పూడిక తీయాలని కోరారు. దానికి డీ జీ ఎం సానుకూలంగా స్పందించి, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## హుండీ లెక్కింపు



**మహదేవపూర్ జూన్ 12 తెలంగాణ వాణి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం యొక్క కానుకల హుండీలను శుక్రవారం రోజున విప్పి లెక్కించారు 2 నెలల 15 రోజులకు 48,25,170/-రు. సమకూరిందని దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ , పర్యవేక్షణాధికారి యం.అనిల్ కుమార్ ధర్మకర్తలు గందె సిరి సత్యనారాయణ సుంకర సీతయ్య, ప్రశాంత్ రెడ్డి, శ్రీధర్ రావు, కుంభం పద్మ శ్యామసుందర్ దేవుడా, కాటం సత్తయ్య, దుర్గయ్య, మరియు యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం అర్చక స్వాములు, సిబ్బంది, భక్తులు , లలిత సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు

## బాల్యం పనికోసం కాదు
## బంగారు భవిష్యత్తు కోసం

**టేకులపల్లి, జూన్12 (తెలంగాణ వాణి) "**



ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలకు పంపుదాం...వారి కలలకు రెక్కలు తొడుగుదాం"అని తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మా పిలుపునిచ్చారు.జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా బానోత్ లక్ష్మా మాట్లాడుతూ,చిన్నారుల హక్కులను పరిరక్షించడం మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై సమాజంలో విస్తృత అవగాహన పెంచడమే ఈ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ప్రతి చిన్నారికి చదువుకునే హక్కు, ఆడుకునే హక్కు,సురక్షితమైన బాల్యాన్ని గడిపే హక్కు రాజ్యాంగబద్ధంగా ఉన్నాయని గుర్తుచేశారు.అయితే,సమాజంలో ఇంకా వేరూనుకుని ఉన్న పేదరికం,నిరక్షరాస్యత,మరియు సామాజిక అసమానతల కారణంగా ఎంతోమంది చిన్నారులు చదువుకు దూరమై బాల కార్మికులుగా మారుతుండటం విచారకరమన్నారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతగా భావించాలి.హోటళ్లు,టీ దుకాణాలు,ఇటుక బట్టీలు,వ్యవసాయ రంగం,పరిశ్రమలు,మరియు గృహ పనుల్లో ఎక్కడైనా పనిలో ఉన్న చిన్నారులను చూసినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు(ట్రాకింగ్ నెంబర్ లేదా చైల్డ్ లైన్ 1098 కి)సమాచారం అందించడం సామాజిక బాధ్యత.చిన్నారి చేతిలో పుస్తకం ఉండాలి కానీ పనిముట్టు కాదు.బాల్యం పనికోసం కాదు...బంగారు భవిష్యత్తు కోసం అని ఆయన ఆకాంక్షించారు."ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలకు పంపుదాం...వారి కలలకు రెక్కలు తొడుగుదాం.బాల కార్మిక వ్యవస్థ లేని సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజం."

**--- బానోత్ లక్ష్మా, జిల్లా ప్రధాన కార్యదర్శి,**
**తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం.**

## టివికేఎస్ భద్రాద్రి జిల్లా కమిటీ సభ్యుడిగా కడుదుల వీరన్న ఎన్నిక

**టేకులపల్లి, జూన్12 (తెలంగాణ వాణి)**



తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యుడిగా టేకులపల్లి మండలానికి చెందిన కడుదుల వీరన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జూన్ 11వ తేదీన మణుగూరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. టేకులపల్లి మండలం నుండి కడుదుల వీరన్నకు జిల్లా కమిటీలో ప్రాతినిధ్యం కల్పించినట్లు సంఘం ముఖ్య నాయకులు ప్రకటించారు.ఈ సందర్భంగా ఎన్నికైన కడుదుల వీరన్న మాట్లాడుతూ...తనపై నమ్మకంతో జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు సంఘం నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ, గ్రామీణ కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతానని, సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.వీరన్న ఎన్నిక పట్ల టేకులపల్లి మండల పరిధిలోని పలువురు కార్మిక నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## వడదెబ్బతో రైతు మృతి

**టేకులపల్లి, జూన్12 (తెలంగాణ వాణి)**



మండల పరిధిలో తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది.పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలి ఓ రైతు ప్రాణాలు కోల్పోయాడు.స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...టేకులపల్లి మండల పరిధిలోని లచ్చతండా గ్రామానికి చెందిన జాటోత్ భీమ్జీ(45)శుక్రవారం ఉదయం తన వ్యవసాయ పొలంలో పత్తి గింజలు నాటే పనుల్లో నిమగ్నమయ్యారు.ప్రస్తుతం ఎండలు మండిపోతుండటంతో,పని చేస్తున్న సమయంలో ఆయన తీవ్రమైన వడదెబ్బకు గురై ఒక్కసారిగా పొలంలోనే స్పృహ కోల్పోయారు.గమనించిన సమీప రైతులు,స్థానికులు వెంటనే ఆయన వద్దకు వెళ్లి పరిశీలించగా,అప్పటికే భీమ్జీ మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు.మృతుడు భీమ్జీ కేవలం వ్యవసాయంపైనే ఆధారపడుతూ తన కుటుంబాన్ని పోషించుకునేవారని గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు.భీమ్జీకి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఉన్నట్టుండి ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి,దుఃఖంలో మునిగిపోయింది.భీమ్జీ మరణంతో లచ్చతండా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఎండ తీవ్రతకు బలైపోయిన పేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని లచ్చ తండా గ్రామస్థులు కోరుతున్నారు.అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించి,ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు సిద్ధం:జిల్లా కలెక్టర్

**మంచిర్యాల,జూన్ 12 (తెలంగాణ వాణి):**
జిల్లాలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయాన్ని డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్, ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ నెల 13వ తేదీన



ఉదయం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం పునర్నిర్మాణం, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో సింగరేణిలో వైద్య పరంగా విధులు నిర్వహించలేని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తారని, సాయంత్రం శ్రీరాంపూర్ ఏరియాలో ఓపెన్ కాస్ట్ గనులను పరిశీలిస్తారని, అనంతరం మంచిర్యాల పట్టణంలో శ్రీ విశ్వనాథ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల పట్టణంలోని వేంపల్లి ప్రాంతంలో గల పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను డి.సి.పి., మంచిర్యాల శాసనసభ్యులు, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. తదనంతరం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్ ను సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

## పేరుకే రైతు బజారు, రోడ్లపైనే కూరగాయల అమ్మకాలు.

- **రైతు బజార్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి.అయిలేని మల్లికార్జున్ రెడ్డి**
- **తెలంగాణ రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షులు.**



**హుస్నాబాద్, జూన్ 12 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని శివాజీనగర్ వ్యవసాయ మార్కెట్‌లో దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన రైతు బజార్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు అయిలేని మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సంవత్సరం క్రితం ప్రారంభించిన రైతు బజార్‌ను కొంతకాలం మాత్రమే నిర్వహించి అనంతరం మూసివేశారని ఆయన తెలిపారు. మార్కెట్ ప్రధాన రహదారికి దూరంగా ఉండటం తో కొనుగోలు దారులు రావడం లేదని కూరగాయల వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో కార్యకలాపాలు నిలిచి పోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన భవనం నిరుపయోగంగా మారి ప్రైవేటు వాహనాల పార్కింగ్ స్థలంగా మారిందని విమర్శించారు. రైతులు, వినియోగదారులకు ఉపయోగపడేలా రైతు బజార్‌ను తిరిగి ప్రారంభించి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. మార్కెట్ కమిటీ అధికారులు, పాలకవర్గం వెంటనే స్పందించి రైతు బజార్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అయిలేనిమల్లికార్జున్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్, జూన్ 12(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 1 లక్షా 58 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి, గోదాములకు తరలించినట్లు వివరించారు. 1 లక్షా 75 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులు, గోదాములకు తరలించినట్లు పేర్కొన్నారు. 30 వేల మెట్రిక్ టన్నుల జొన్న పంట దిగుబడి రాగా, ఇప్పటికే 20 వేల మెట్రిక్ టన్నుల జొన్న పంటను కొనుగోలు చేశామని, మిగిలిన ధాన్యాన్ని మరో మూడు రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేస్తామని తెలిపారు. పంట కొనుగోలుకు సంబంధించి, డబ్బులను ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయగలిగామని చెప్పారు. రానున్న పంట కాలానికి సంబంధించి రైతులకు ఎరువుల కొరత రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులెవరూ కూడా యూరియా లభ్యతపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ప్రస్తుతం 10734 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు వారి అవసరాన్ని బట్టి యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఎరువుల దుకాణం వద్ద ప్రత్యేకంగా ఒక పోస్టరును అందుబాటులో ఉంచుతామని, ఇందులో ఎరువుల ధరలు, తదితర వివరాలు ప్రదర్శించబడతాయని అన్నారు. రైతుల వద్ద ఎరువుల కోసం అధిక ధరలు వసూలు చేస్తే, 8977751754 నంబరును సంప్రదించవచ్చునని వివరించారు. ఎరువుల దుకాణదారులు, రైతుల వద్ద నుంచి అధిక డబ్బులు తీసుకోరాదని హెచ్చరించారు. అధిక డబ్బులు తీసుకునే దుకాణదారులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఇప్పటికే అధిక ధరలకు ఎరువులను విక్రయించిన పలు దుకాణదారులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమవుతున్నందున, ప్రజలకు ఈ ప్రక్రియపై మీడియా మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్ ఫెడ్ డీఎం మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**ఎల్లారెడ్డి జూన్ 12 తెలంగాణ వాణి ప్రతినిధి**
ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో నీ తాండూర్ కిచ్చన్న పేట్ పరిధిలోనీ ఆత్మకూర్, జలాల్పూర్, రాఘవపల్లి, కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ విక్టర్ , డి సి ఎస్ ఓ వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్ , ఎమ్మారో బిక్షపతి గార్లు సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఆకిడి గంగ రెడ్డి గారు ప్రారంభం నుండి కూడా వాహనాలు సరిగ్గా ఇంకా చాలా ధాన్యం కేంద్రాలలోనే ఉంది అకాల వర్షాల వల్ల నింపిన బస్తాలు తడవటం జరుంగుతది కావున లారీలను ఎక్కువ సంఖ్యలో పంపించి తొందరగా ధాన్యం తరలించేందుకు తగు చర్యలు తీసుకోగలరని తెలియజేయగా జేసీ గారు స్పందిస్తూ పూర్తీ దాన్యాని తరలించేందుకు లారీలు ఏర్పాటు చేసి వెంబడే మిల్లులకు తరలించి పూర్తి చేస్తామని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ జలాల్పూర్ సర్పంచ్లు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గారు మానిటరింగ్ అధికారి లక్మన్ సార్ ఏఈవో మురళి సిబ్బంది రైతులు ఉన్నారు.

## ఓటర్ల హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది: విజయ్ నాయుడు




**చర్ల, జూన్ 12 (తెలంగాణ వాణి)**
భద్రాచలంలోని హరిత హోటల్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమావేశం (ఎస్ఐఆర్)లో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు పాల్గొన్నారు. చర్ల మండలంలోని 36 బూత్‌లకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఓటర్ల జాబితాలో చోటుచేసుకునే అక్రమాలు, ఓటు చోరీకి దారితీసే అంశాలు, వాటిని గుర్తించి నివారించే విధానాలపై జిల్లా కాంగ్రెస్ నాయకులు బీఎల్‌ఏలకు అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా పరిశీలన, అర్హులైన ఓటర్ల నమోదు, అక్రమ తొలగింపుల నివారణ వంటి అంశాలపై సూచనలు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తదితర నాయకులు హాజరై బీఎల్‌ఏలకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా విజయ్ నాయుడు మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన వ్యక్తి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా చూడటం బీఎల్‌ఏల ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు హక్కు పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో జరిగే అక్రమాలపై అప్రమత్తంగా ఉండి, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఏలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సీఈఐఆర్ పోర్టల్‌తో మూడు మొబైళ్లు గుర్తింపు

**రామకృష్ణపూర్, జూన్ 12 (తెలంగాణ వాణి):**
పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ట్రేస్ చేసి సంబంధిత యజమానులకు పోలీసులు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బ్లాక్ చేయించాలని సూచించారు. ప్రజలు మొబైల్ ఫోన్ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది అఖిల్ రెడ్డి, రమ్యశ్రీ పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అవగాహన సదస్సు



**మంచిర్యాల,జూన్ 12 (తెలంగాణ వాణి):**
హాజీపూర్ మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. తహసిల్దార్ పుష్పలత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంచిర్యాల నియోజకవర్గం నాయబ్ తహసిల్దార్ గడియారం శ్రీహరి హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని బీఎల్వోలు, బీఎల్ఏలు, సూపర్వైజర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ఎలా అమలు చేయాలనే అంశంపై అవగాహన కల్పించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహించి వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సీనియర్ సహాయకులు సంజీవ్, మండల గిర్దావర్లు ప్రభు, మంగ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మృతి

**లక్షెట్టిపేట జూన్ 12 (తెలంగాణ వాణి).**



లక్షెట్టిపేట మండలం దౌడేపల్లి గ్రామానికి చెందిన అడప ఉమా అనే 51 సంవత్సరాల మహిళ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందింది. మృతురాలు గత నాలుగు సంవత్సరాల నుండి నడుము నొప్పి , కడుపునొప్పితో అవస్థ పడుతుంది. కుటుంబ సభ్యులు ఆస్పత్రుల్లో చూపించి మందులు వాడిన నయం కాలేదు. ఈనెల 10వ తారీఖున నొప్పులు అధికం కావడంతో అవి భరించలేక పంటకు కొట్టే పురుగుల మందు తాగి వాంతులు చేసుకోగా కుటుంబ సభ్యులు గమనించి 108 లో లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు కరీంనగర్ తరలించగా అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. మృతురాలి భర్త అడప శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## మాల్తుమ్మెద రైతు విజ్ఞన కేంద్రం వ్యవస్థాపన దినోత్సవం



**ఎల్లారెడ్డి జూన్ 12 తెలంగాణ వాణి ప్రతినిధి**
తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, మాల్తుమ్మెద లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62 వ వ్యవస్థాపన దినోత్సవం జరపడం జరిగింది. ఇ ప్రోగ్రామ్ లో బాగంగా శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్.జె.కె.రేవంత్ నాథన్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించే బోధన,పరిశోధన, విస్తారన సేవల గురుంచి వివరించడం జరిగింది. వానకాలం లో వేయాల్సిన పంటలు మరియు తీసుకోవలసిన తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇఫ్కో ప్రతినిధి విష్ణు నానో యూరియా, నానో డి ఎ పి మరియు డ్రోన్ ల వడకం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం కి మాల్తుమ్మెద సర్పంచ్ సాయిలు మరియు గోపాల్ పేట్,చినూర్,మల్తుమ్మెద రైతులు పాల్గోనడం జరిగింది.

# శాతవాహన అర్థ శాస్త్ర విభాగంలో పి.శ్రీనివాస్‌కు పరిశోధక పట్టా



**కరీంనగర్ టౌన్:జూన్ 12 (తెలంగాణ వాణి)**

శాతవా హన విశ్వవిద్యాలయంలోని విశ్వవిద్యాలయ కళలు, సామాజికశాస్త్ర కళాశాల లోని అర్థ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ డిగ్రీ ను పరిశోధక విద్యార్థి పి.శ్రీనివాస్ కి అందజేశారు. తన పరిశోధన గ్రంథం "సొసైయో ఎకనామిక్ కండిషన్స్ అఫ్ అగ్రికల్చరల్ లబోరర్స్ అఫ్ పెద్దపల్లి డిస్ట్రిక్ట్" పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయ కార్మికుల సామాజిక -ఆర్థిక పరిస్థితులు "అనే అంశం తీసుకొని అర్థ శాస్త్ర బి ఓ ఎస్ ఆచార్య వరప్రసాద్ పర్యవేక్షణలో పరిశోదన చేసి బహిరంగ మౌఖిక పరీక్షలో నిరూపించిం చిన గ్రందానికి డాక్టరేట్ డిగ్రీకి (పరిశోధక పట్టా) అర్హత సాధించినట్లు విశ్వవిద్యాల య పరీక్షల నియంత్రణ అధికారి డా.డి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ డిగ్రీకి సహకరించిన అర్థ శాస్త్ర విభాగాధిపతి డా.కే.శ్రీవాణి, విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్, అధ్యాపకులకు పరిశోధక విద్యార్థి కృతజ్ఞతలు తెలియ జేశారు.

# అక్రమాల్ని ఎండగడితే అక్రమ కేసులా?

**భూకబ్జాలను ప్రశ్నించినం దుకు రూ.5 కోట్ల పరువు నష్టం దావానా ?**

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి:జూన్ 12 (తెలంగాణ వాణి)**

బాధిత ప్రజల పక్షాన నిలబడి, సమాజంలో జరుగుతున్న భూకబ్జాలు,అవినీతి అక్రమాలను నిరంతరం ప్రశ్నిస్తున్న 'పీపుల్స్ డైరీ' దినపత్రిక, దాని సిబ్బందిపై కొందరు స్వార్థపరులు, అవినీతి అధికారులు అక్రమ కేసులు బనాయించడాన్ని, బెదిరింపులకు దిగడాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్, కండె సుధాకర్ తీవ్రస్థాయిలో ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ ను హరించేలా సాగిస్తున్న ఇటువంటి కక్షసాధింపు చర్యలు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు వంటివని వారు స్పష్టం చేశారు.

?నిజాలు రాస్తే రూ.5 కోట్ల దావా వేస్తారా?

?ఖమ్మం జిల్లా కారేపల్లి (సింగరేణి) మండలం ఉసిరికాయలపల్లి గ్రామ పరిధిలో పేద రైతు పచ్చిపాల భద్రయ్యకు చెందిన భూమిని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నించిన మాజీ ఆర్టిఐ కమిషనర్ గగులోత్ శంకర్ నాయక్ అక్రమాలను ఎండ గట్టినందుకు గానూ 'పీపుల్స్ డైరీ' న్యూస్ సంస్థపై,జర్నలి స్టులపై రూ.5 కోట్ల పరువు నష్టం దావా నోటీసులు పంపడాన్ని అంబేద్కర్ సంఘం నేతలు తీవ్రంగా తప్పుపట్టారు.?"బాధితుడు పచ్చిపాల భద్రయ్య తాను సాగు చేసుకుంటున్న భూమిని కాపాడుకోవడానికి, అక్రమార్కుల వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం అత్యంత బాధాకరం."

?రికార్డుల్లో ఉన్నదే పత్రిక రాసింది!

?సింగరేణి తహసిల్దార్ రికార్డుల ప్రకారం కూడా సదరు భూమి భద్రయ్యదేనని రుజువైందని,బాధితుడి ఫిర్యాదు మేరకు ఇప్పటికే కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో శంకర్ నాయక్‌పై ఎఫ్ఐఆర్ నమోదైందని నేతలు గుర్తు చేశారు.నిజాలు ఇలా ఉంటే, పత్రిక నోరు నొక్కేందుకు ప్రయత్నించడం సిగ్గుచేట న్నారు.

?అంబేద్కర్ సంఘం డిమాండ్లు

? ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఉసిరికాయలపల్లి వివాదాస్పద భూములపై రీ-సర్వే నిర్వహించి,అసలైన పేద భూ యజమానులకు పూర్తి న్యాయం చేయాలి.

?తప్పుడు రికార్డులు సృష్టించి న అక్రమార్కులపై,వారికి సహకరించిన అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

?ప్రజల పక్షాన నిలిచిన 'పీపుల్స్ డైరీ' దిన పత్రిక సంస్థ,విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే బేషరతుగా ఉపసంహరించు కోవాలన్నారు.

?'పీపుల్స్ డైరీ'కి మా సంపూర్ణ మద్దతు!

?నిత్యం సత్యం వైపు నిలబడే 'పీపుల్స్ డైరీ' దినపత్రిక సంస్థకి,జర్నలిస్టులకు తెలంగాణ అంబేద్కర్ సంఘం ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతు తెలుపుతూ,కొండంత అండ గా ఉంటుందని చెప్యాల ప్రకాష్,కండె సుధాకర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎంతటి శక్తులు ఎదురొచ్చినా ప్రజా పక్షాన పోరాడే కలాలను ఆపలేరని వారు హెచ్చరిం చారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత



**జమ్మికుంట, జూన్ 12, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామ పరిధిలోని అంబేద్కర్ కాలనీ కి చెందిన బోయిని ఎల్లమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా.. మృతురాలి కుటుంబ సభ్యులను సర్పంచ్ పోల్సాని వినోద-నారాయణరావు కుమారుడు పోల్సాని వేణురావు పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూపాయలు 5 వేల ఆర్థిక చేయూతను అందించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప-సర్పంచ్ రెబెల్లి వెంకటేష్, వార్డు సభ్యులు మాట్ల సురేష్, పుల్లూరి రాజేశ్వరి-రాములు, బండారి ప్రశాంత్, కుటుంబ సభ్యులు బోయిని అంకుష్, బోయిని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలోబీఆర్ఎస్ సభ్యత్వ నమోదు అవగాహన సమావేశం





**జమ్మికుంట:జూన్ 12 (తెలంగాణ వాణి)**

హుజూరా బాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణం ఎంపీఆ ర్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్ర మం,ఎస్ఐఆర్ ఓటర్ నమో దు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశం జరిగిం ది.పార్టీ శ్రేణులు,ప్రజాప్రతిని ధులు,కార్యకర్తలు,అభిమా నులతో సభాప్రాంగణం గులాబీమయంగా మారింది.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,హుస్నా బాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్,సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాకేష్ కుమార్,ఎర్రోళ్ల శ్రీనివాస్,గెల్లు శ్రీనివాస్ తదితరులు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హుజూరా బాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచింద న్నారు .తెలంగాణ సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు ప్రతి అడుగు లోనూ బీఆర్ఎస్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుం దన్నారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన లో తెలంగాణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభు త్వం పూర్తిగా విఫలమైంద న్నారు.గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయా యని,రైతులు,యువత, మహిళలు, నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నాయకుడు కేసీఆర్ అని, సంక్షేమం--అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేసిన పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని పేర్కొ న్నారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని,రానున్న రోజుల్లో గులాబీ జెండా మరింత బలంగా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టకాలంలోనూ అండగా నిలిచిన ప్రతి కార్య కర్తకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.కార్యక ర్తల కష్టమే పార్టీ బలం అని,వారి త్యాగాలు ఎప్పటికీ వృథా కావని అన్నారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ,సీడ్ వరి,సాధారణ వరి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని,మక్క కొనుగోళ్లు,యూరియా సరఫరా,సాగునీటి నిర్వహ ణలో ప్రభుత్వ వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు.

దళితబంధు పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన ఆయన,బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలను కొనసాగించకుం డా ప్రజలను నిరాశపరచడం బాధాకరమన్నారు. అలాగే హుజూరాబాద్ డంపింగ్ యార్డ్ అంశంపై ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలని,ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ప్రశ్నించడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ వెనుకాడదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో, హరీశ్ రావు ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల భవనా లకు శంకుస్థాపనలు చేసి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశామని గుర్తుచేశారు. తెలంగాణలో సమగ్ర అభివృద్ధి,సామాజిక న్యాయం,సంక్షే మమే బీఆర్ ఎస్ లక్ష్యమని తెలిపారు.రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని,ప్రతి గ్రామంలో గులాబీ జెండా మరింత బలంగా ఎగిరేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ నాయకత్వమే ప్రత్యామ్నా యం అని ప్రజలు నమ్ముతు న్నారని పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

# బహుళ సాంస్కృతిక దేశంలో అంతర్మత సంభాషణ యొక్క ప్రాముఖ్యత

భారతదేశం వంటి విశాలమైన మరియు వైవిధ్యభరితమైన దేశంలో వివిధ మతాలు, భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలకు చెందిన ప్రజలు కలిసి జీవిస్తున్నారు. వారణాసి దేవాలయాల నుండి ఢిల్లీ మసీదుల వరకు, గోవా చర్చిల నుండి అమృతసర్ గురుద్వారాల వరకు ఈ వైవిధ్యం కేవలం కనిపించడమే కాదు, ప్రజల దైనందిన జీవితంలో లోతుగా పాతుకుపోయి ఉంది.

అయితే, ఈ వైవిధ్యంతో పాటు కొన్ని సవాళ్లు కూడా ఉంటాయి. పరస్పర అవగాహన లేకపోవడం వల్ల అపోహలు, మూస ధారణలు, కొన్నిసార్లు ఘర్షణలు కూడా తలెత్తుతాయి. ఇలాంటి సందర్భాల్లో అంతర్మత సంభాషణ కేవలం ముఖ్యమైనదే కాదు, అత్యవసరమైనదిగా మారుతుంది.

అంతర్మత సంభాషణ అంటే వివిధ మతాలకు చెందిన ప్రజలు కలిసి మాట్లాడటం, వినటం, ఒకరి విశ్వాసాలు మరియు ఆచారాలను మరొకరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం. ఇది ఎవరి మతాన్ని మార్చడం కోసం కాదు లేదా ఒక మతం మరొక మతం కంటే గొప్పదని నిరూపించడం కోసం కాదు. దీని ప్రధాన ఉద్దేశ్యం పరస్పర గౌరవం, విశ్వాసం మరియు శాంతియుత సహజీవనాన్ని పెంపొందించడం.

భారతదేశ చరిత్ర కూడా ఇటువంటి సంభాషణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. "వైవిధ్యంలో ఏకత్వం" అనే భావన భారత జాతీయ గుర్తింపులో ప్రధాన స్థానాన్ని కలిగి ఉంది. మహాత్మా గాంధీ అన్ని మతాలలోనూ సత్యం ఉందని, వాటిని సమానంగా గౌరవించాలని విశ్వసించేవారు. ఆయన తరచూ వివిధ మతాల ప్రజలతో సంభాషిస్తూ మత సామరస్యాన్ని ప్రోత్సహించారు. అలాగే మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ బలం అనేక మతాలు శాంతియుతంగా సహజీవనం చేసే సంయుక్త సంస్కృతిలో ఉందని పేర్కొన్నారు.

అంతర్మత సంభాషణ వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలలో ఒకటి భయం మరియు అపోహలను తగ్గించడం. సాధారణంగా ప్రజలు తమకు తెలియని విషయాల పట్ల భయపడతారు. వివిధ మతాల ప్రజలు పరస్పరం కలిసినప్పుడు, వారు ఒకరినొకరు కేవలం మత గుర్తింపుల ద్వారా కాకుండా మనుషులుగా చూడటం ప్రారంభిస్తారు. ఒక హిందువు ముస్లింకు మాట్లాడటం, ఒక క్రైస్తవుడు సిక్కు అభిప్రాయాలను వినడం, ఒక జైనుడు బౌద్ధుడితో సంభాషించడం వంటి సాధారణ పరస్పర చర్యలు ఎన్నో మూస ధారణలను చెరిపివేస్తాయి. ఈ సంభాషణల ద్వారా దయ, నిజాయితీ, కరుణ, మానవత్వం పట్ల గౌరవం వంటి విలువలు అన్ని మతాలలోనూ ఉన్నాయని ప్రజలు గ్రహిస్తారు.

నేటి డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారం చాలా వేగంగా వ్యాపిస్తోంది. సామాజిక మాధ్యమాలు కొన్నిసార్లు విభజనాత్మక కథనాలను ప్రోత్సహించి సమాజంలో ఉద్రిక్తతలను పెంచ గలవు. మత బోధనలపై తప్పుడు ప్రచారం లేదా వక్రీకృత వ్యాఖ్యానాలు పరస్పర అవిశ్వాసానికి దారితీయవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో అంతర్మత సంభాషణ ఒక శక్తివంతమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. సమాజాల మధ్య బలమైన సంబంధాలు ఉన్నప్పుడు ప్రజలు వదంతులను నమ్మే అవకాశాలు తగ్గి, నిజాలను ధృవీకరించే అవకాశం పెరుగుతుంది.

అంతర్మత సంభాషణ మరో ముఖ్యమైన పాత్ర తీవ్రవాదం మరియు అతివాద భావజాలాన్ని నిరోధించడంలో ఉంది. ఒంటరితనం లేదా నిర్లక్ష్యం అనుభవించే వ్యక్తులు కొన్నిసార్లు అతివాద సిద్ధాంతాల బారిన పడవచ్చు. సంభాషణ ద్వారా వారు తమ సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరచి, నిర్మాణాత్మక పరిష్కారాలను కనుగొనే అవకాశం పొందుతారు. దీనివల్ల వారు హానికర మార్గాల వైపు మళ్లే అవకాశాలు తగ్గుతాయి.

అంతర్మత సంభాషణ భారత రాజ్యాంగ విలువలతో కూడా సన్నిహితంగా అనుసంధానమై ఉంది. రాజ్యాంగం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛను కల్పిస్తూ సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది. అయితే కేవలం చట్టాలు మాత్రమే సామరస్యాన్ని తీసుకురాలేవు. ప్రజల చురుకైన భాగస్వామ్యం కూడా అవసరం. సంభాషణ ద్వారా రాజ్యాంగ విలువలు ఆచరణలోకి వస్తాయి. ఇది ప్రజలను కేవలం సహించడమే కాకుండా, పరస్పరం గౌరవించడానికీ ప్రోత్సహిస్తుంది.

అయితే అంతర్మత సంభాషణ ఎల్లప్పుడూ సులభం కాదు. దీనికి సహనం, విశాల దృక్పథం మరియు విభేదాల మధ్య కూడా పరస్పరం వినగలిగే మనస్తత్వం అవసరం. కొన్ని సందర్భాల్లో సంభాషణలు అసౌకర్యంగా అనిపించవచ్చు. అయినప్పటికీ సంభాషణను నివారించడం సమస్యలను మరింత పెంచుతుంది. దీర్ఘకాలిక సామరస్యానికి నిజాయితీతో కూడిన గౌరవప్రదమైన సంభాషణలు అవసరం.

అంతర్మత సంభాషణ కేవలం ప్రముఖుల సమావేశాలకు లేదా అధికారిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకూడదు. ఇది గ్రామాలు, చిన్న పట్టణాలు మరియు నగర ప్రాంతాల వరకు విస్తరించాలి. సాధారణ ప్రజలు పరస్పరం అర్థవంతమైన సంభాషణల్లో పాల్గొన్నప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుంది. మహిళలు, యువత మరియు అణగారిన వర్గాల భాగస్వామ్యాన్ని కూడా నిర్ధారించాలి.

అంతర్మత సంభాషణ అనేది కేవలం వైవిధ్యాన్ని నిర్వహించే సాధనం మాత్రమే కాదు; బలమైన మరియు ఐక్య సమాజ నిర్మాణానికి పునాది. భారతదేశం వంటి దేశంలో, అనేక గుర్తింపులు కలిసి జీవిస్తున్నప్పుడు, సంభాషణ భిన్నతలను కలుపుతూ వాటిని బలాలుగా మారుస్తుంది. మన మతాలు వేర్వేరు కావచ్చు, కానీ మన మానవత్వం ఒక్కటే అనే విషయాన్ని ఇది గుర్తుచేస్తుంది. పరస్పరం వినడం, గౌరవించడం, కలిసి పనిచేయడం ద్వారా వైవిధ్యాన్ని భయపడకుండా సంబరంగా స్వీకరించే సమాజాన్ని నిర్మించవచ్చు.

# వచ్చే ఎన్నికల్లో అధికారం మాదే : మాజీ మంత్రి హరీశ్ రావు

- నీ హిట్లర్ పాలన అంతం అవడం ఖాయం
- కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావడం ఖాయం.
- కార్యకర్తలతో హరీశ్ రావు సమావేశం



**జమ్మికుంట: జూన్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్‌లో హుజూరా బాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమా వేశానికి బీఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు,మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ కార్యకర్తలు ఎవరూ నిరుత్సా హపడవద్దని, భయప డవద్దని సూచించారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టాన్ని,త్యాగా లను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని అన్నారు.ఇంకో రెండేళ్లలో ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్నప్పు డు ఆగిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించి తెలంగాణను మరింత అభి వృద్ధి పథంలో నడిపిద్దామ న్నారు.మనం కోల్పోయిన అభివృద్ధిని,ప్రజల సంక్షేమా న్ని మరోసారి సాధించుకుం దామని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి హిట్లర్ పాలన అంతం అవడం ఖాయమని కార్యకర్తలతో అన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ,కష్టకాలంలో నా వెంట నిలబడి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు వారి కష్టానికి గుర్తింపుగా 127 గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించి నాయకులుగా నిలబెట్టామని తెలిపారు. జమ్మికుంట, హుజూరాబాద్ మున్సి పా,లిటీల్లో కౌన్సిలర్ల విజయానికి కూడా తోడుగా నిలిచామన్నారు. హుజూరా బాద్ డంపింగ్ యార్డ్ రద్దుకు సంబంధించిన రిటన్ కాపీ వెంటనే ఇవ్వాలని,లేకపోతే ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నిస్తామని హెచ్చరించా రు.కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక హుజూరాబాద్ నియోజకవ ర్గానికి ?1,001 కోట్లు తీసుకొ స్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సభ్యత్వా నమోదును బహిష్కరించండి

- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని నిలదీయండి
- మాజీ మంత్రి హరీష్ రావు ఎక్కడికి వెళ్తే అక్కడ ఓటమే
- కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్

**హుజురాబాద్ జూన్ 12 (తెలంగాణ వాణి)**

బిఆర్ఎస్ సభ్యత్వ కార్యక్రమాన్ని ఎక్కడికక్కడ అడ్డుకోవాలని తిప్పారపు సంపత్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం జమ్మికుంటలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది దానిని ఉద్దేశించి హుజురాబాద్ నియోజకవర్గం మా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ ప్రజలు గ్రామ గ్రామన బిఆర్ఎస్ సభ్యత్వని వ్యతిరేకిం చాలని పిలుపునిస్తున్నామ న్నారు.ఎందుకంటే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరాచకాలు ఈ నియోజకవర్గంలో రోజు రోజుకు పెరిగిపోయాయి ప్రభుత్వ అధికారులను, వ్యాపారస్తులను చివరికి పోలీస్ అధికారులను కూడా వేధించే పరిస్థితికి దిగజారా డని ఈ సందర్భంగా తెలియ జేస్తున్న, ప్రజలకు ఎన్నో అబద్ధాలు చెప్పి ఎమ్మెల్యేగా గెలిచిన పాడి కౌశిక్ రెడ్డి గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం పూర్తిగా మర్చిపో యాడు,ఒకవైపు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వా న్ని బిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తు మీటింగ్ పెట్టుకుని బహిరం గంగానే ప్రెస్ మీట్ లు పెట్టిన సందర్భాలు ఎన్నో కాని మరోవైపు బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమమని ప్రజల్లోకి వెళ్లడం కౌశిక్ రెడ్డికి సిగ్గుచేటు.ఈ సభ్యత్వ నమో దు ముఖ్యఅతిథిగా ట్రిబుల్ షూటర్ అని చెప్పుకునే మాజీ మంత్రి హరీష్ రావు ఏ ఎమ్మెల్యే ఎన్నిక విజయవం తం చేసిండో చెప్పాలని సూటిగా అడుగుతున్నా అప్పటి మంత్రి అయిన హరీష్ రావును నమ్మి 2020 దుబ్బాక ఉప ఎన్నిక ఇంచార్జి గా పంపుతే అక్కడ రఘునం దన్ రావు ఎలా గెలిచాడో మాజీ మంత్రి హరీష్ రావు చెప్పాలి,2021 హుజురాబాద్ ఉప ఎన్నిక ఇంచార్జి గా హరీష్ రావు నే నియమించా రు అప్పుడు ఈ ట్రిబుల్ షూటర్ ఎత్తుగడలు,ఆలోచ నలు,ప్రణాళికలు ఎటు వెళ్లాయి మూడో సారి కూడా కెసిఆర్ నమ్మి 2025 జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఇంచార్జి గా ఈ ట్రిబుల్ షూటర్ అయిన హరీష్ రావునే పంపిస్తే మళ్ళీ ఓటమి పాలయ్యాడని బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి హరీష్ రావు ఎక్కడికి వెళ్లిన ఓటమి చెందడమే దీనికి నిదర్శనం కదా ? అని అడుగుతున్న మళ్ళీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పక్షాన హుజురా బాద్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా రావడం వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఓటమి చెందడం గ్యారంటీ అని పూర్తిగా వివరించడం జరిగింది.



# సేంద్రీయ వ్యవసాయం చేస్తే మరో 4 వేలు అదనం



అదిలాబాద్, : రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెట్టబడి సాయంగా వివిధరకాల పథకాల ద్వారా డబ్బులను అందిస్తున్నాయి. అంతే కాకుండా.. పంట నష్టం జరిగితే పరిహారం.. ప్రకృతి వైపరీత్యా ల కారణంగా పంట నష్టపోతే.. బీమాను కల్పిస్తున్నారు. అయితే వ్యవసాయం పంటలకు చీడ పీడల నుంచి రక్షణకు ఎక్కువగా కెమిక ల్స్ ఉపయోగిస్తున్నారు. దీనివల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలా కాకుండా.. రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టానికి పరిహారం, బీమా వంటి పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ.. రైతులు పంటలను తెగుళ్లు, చీడపీడల నుంచి రక్షించుకోవడానికి ఎక్కువగా రసాయన ఎరువులను వాడుతున్నారు. ఈ రసాయనాల వల్ల నేల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా.. ప్రభుత్వాలు రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించేందుకు కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా.. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఎకరానికి రూ. 4,000 ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. వీటితో పాటు.. తెలంగాణ రైతులకు రైతు భరోసా, రైతు బీమా? లాంటివి కూడా వర్తించనున్నాయి. ఈ పథకం గురించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకాన్ని తెలంగాణలో జిల్లాల వారీగా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఒక్కో జిల్లాలో క్లస్టర్లను ఏర్పాటు చేసి, ఒక్కో క్లస్టర్‌లో రెండు నుంచి మూడు గ్రామాలను ఎంపిక చేస్తున్నారు. ఒక్కో క్లస్టర్‌లో కనీసం 125 ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రైతులకు సహాయం చేయడానికి, ఒక్కో క్లస్టర్ నుంచి ఇద్దరు రైతులను 'కృషి సఖీలు' లేదా 'క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్'గా ఎంపిక చేస్తున్నారు. వీరికి నెలకు రూ. 5,000 వేతనం ఇవ్వనున్నారు. వీరికి శిక్షణ ఇవ్వడానికి మాస్టర్ ట్రైనీలు ఉంటారు. ఈ సంవత్సరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 9,250 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ పథకం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది, సాగు ఖర్చులు కూడా తగ్గుతాయి. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం జాతీయ బ్రాండ్ కల్పించి, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుంది. జిల్లాల్లోని పరిశోధనా కేంద్రాలలో నమూనా క్షేత్రాలు ఏర్పాటు చేసి, రైతులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇస్తారు. హన్మకొండ జిల్లాలో కూడా ఈ పథకం వేగవంతంగా అమలవుతోంది. జిల్లాలోని పలు గ్రామాలలో క్లస్టర్లను ఏర్పాటు చేసి, రైతులకు శిక్షణ ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైంది.వ్యవసాయానికి అవసరమైన బయో ఎరువులు, జీవ రసాయనాలు అందుబాటులో ఉంచడానికి ప్రతి క్లస్టర్‌కు మూడు బయో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో కేంద్రానికి ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తుంది. ఈ కేంద్రాలను రైతు సంఘాలు లేదా సహకార సంఘాలు నిర్వహించవచ్చు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 49 బయో కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# దొడ్డుబియ్యం అమ్మకం సవాలే!



నల్గోండ: తెలంగాణ ప్రభుత్వానికి దొడ్డు బియ్యాన్ని వేలం వేయడం సవాల్‌గా మారింది. గోదాములు, రేషన్ షాపుల వద్ద నిల్వ ఉన్న దొడ్డు బియ్యం విక్రయానికి సివిల్ సప్లయ్ శాఖ టెండర్ పిలిచినా.. ఒక్క కంపెనీ కూడా ముందుకు రావడం లేదు. వేలం వేయడం ఆల స్యమైన కొద్దీ నష్టం కూడా పెరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో దొడ్డు బియ్యం విక్రయానికి మరోసారి టెండర్‌ను ఆహ్వానించి.. త్వరగా విక్రయించాలని సంబం ధిత శాఖ అధికారులు ఆలోచన చేస్తున్నారు. తెలంగాణ పర్యాటకం రెండోసారి ఆహ్వానించే టెండర్‌లో.. కిలో బియ్యం ధరను కొంత తగ్గించాలనే ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం. సర్కార్ నుంచి అనుమతి రాగా నే.. టెండర్ ఆహ్వానించా లనే యోచనలో ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. గతేడాది ఏప్రిల్‌లో ఉగాది నుంచి రాష్ట ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డులున్న వినియోగదా రులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అప్పటి వరకు రాష్ట్రలో 1.40 లక్షల మెట్రిక్ ట న్నుల దొడ్డు బియ్యం మిగిలింది. ఈ బియ్యం విలువ సుమారుగా రూ.500 కోట్ల వరకు ఉంటుందని సివిల్ సప్లయ్ శాఖ అంచనా వేసింది. మిగిలిపోయిన ఈ దొడ్డు బియ్యం టెండర్ ద్వారా విక్రయించా లని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే గత నెలలోనే పేరుకుపోయిన దొడ్డు బియ్యానికి సివిల్ సప్లయ్ శాఖ టెండర్‌ను ఆహ్వానించినా.. ఒక్క టెండర్ కూడా రాలేదు. దీంతో దొడ్డుబియ్యం కొనుగోలు కోసం టెండర్లు వస్తే గత మంగళవారమే తెరవాలి. కానీ ఒక్క టెండర్ కూడా రాకపోవడం తో.. మరోసారి టెండర్లను ఆహ్వానానికి కసరత్తు చేస్తున్నారు.అయితే దొడ్డు బియ్యం కొనుగోలుకు మొదటి సారి బిడ్డర్లు ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం మొత్తం నిల్వగా ఉన్న 1.40 లక్షల టన్నులను ఒకే లాట్ కింద పెట్టడమే ఇబ్బందికరంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ఈ టెండర్‌క్ పెద్ద బిడ్డర్లు రాకపోవడం, చిన్నబిడ్డర్లు పాల్గొనే అవకాశం లేక పోవడం ప్రధాన కారణమని చెబుతున్నారు. కనీసం చిన్న లాట్లుగా ఏర్పాటుచేసి టెండర్ ఆహ్వానిస్తే ఎక్కువ సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనే అవకాశం ఉండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా వేలం వేయాలనుకున్న బియ్యం ధరను కిలో రూ.24గా సివిల్ సప్లయ్ శాఖ ముందే నిర్ణయించడం కూడా బిడ్డర్లు ముందుకు రాకపోవడానికి ప్రధానకారణమని చర్చ ఉంది. వేలం వేయాలనుకుంటున్న దొడ్డురకం బియ్యం అప్పటికే పాతపడటం, సగానికిపైగా పురుగులు పట్టి నాణ్యత లోపించి ఉండటంతో ఆ ధర మరీ ఎక్కువ అని బిడ్డర్లు అభిప్రాయపడిన ట్లు తెలిసింది. ఇది సివిల్ సప్లయ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, ముందుచూపులేని వి ధానంతోనే సర్కార్‌కు ఆర్థికంగా తీవ్రనష్టం చేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండోసారి ఆహ్వానించే టెండర్లలో మార్పు లు చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఏప్రిల్ నుంచి రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిసినా.. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి దొడ్డుబియ్యాన్ని సరఫరా చేశారు. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన తేదీ మేరకు ఏప్రిల్ నెలలోనే ఉగాది పండుగ రోజునే సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడంతో.. గోదాముల్లో 1.4 లక్షల టన్నుల బియ్యం, రేషన్‌షాపు డీలర్ల వద్ద 40 వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలుగా పేరుకుపోయినాయి.రేషన్‌షాపుల్లోని బియ్యం పందికొక్కులు బుక్కి, ముక్కిపోయి పాడైపోతు న్నాయని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డీలర్లు అధికారులు ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదులు చేశారు. అధికారుల ఉదాసీనత వల్లే 10 నెలలుగా రూ.500 కోట్ల విలువైన బియ్యం అటు రేషన్‌దుకాణాలు, ఇటు గోదాముల్లో మూలుగుతున్నట్లుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దొడ్డుబియ్యాన్ని వేలం వేయాలని అప్పటి సివిల్ సప్లయ్ శాఖ కమిషనర్ చౌహాన్ ఉత్తర్వులు జారీచేసినా టెండర్ పట్టాలెక్కడానికి 4నెలలు పట్టడం గమనార్హం. అధికారులు ముందుగా స్టాక్ నిలిపేసి నా, లేదంటే స్టాక్‌ను వెంటనే వేలంలో అమ్మినా సివిల్ సప్లయ్‌కు భారీనష్టం తప్పేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# 8 వేల కోట్లతో మంచినీటి సరఫరాకు ప్రణాళికలు



హైదరాబాద్,: హైదరాబాద్ సిటీలో తాగునీటి ఎద్దడి లేకుండా, అన్ని ప్రాంతాలకు నిరంతరాయంగా నీటిని సరఫరా చేసేందుకు జలమండలి రూ. 8,000 కోట్ల భారీ వ్యయంతో ఒక భారీ ప్రణాళిక ను సిద్ధం చేసింది. హైదరాబాద్ నగరానికి నీటిని అందించే కృష్ణా, గోదావరి, సింగూరు, మంజీరా మరియు జంట జలశయాల (ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్) వనరులను ఒకే గొడుగు కిందకు తెస్తూ,నగరం చుట్టూ 140 కిలోమీటర్ల మేర 'రేడియల్ రింగ్ మె యిన్' పైపులైన్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ప్రధాన పైపులైన్లు వేసి, దానికి అనుసంధానంగా మరో 96 కిలోమీటర్ల మేర అంతర్గత నెట్‌వర్క్‌ను నిర్మించడం ద్వారా నగరం నలుమూలలకూ నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయనున్నారుగతంలో కేవలం జంట జలశయాలపై ఆధారపడిన నగరం, ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల నుండి నీటిని పొందుతోంది. అయితే, ఏదైనా ఒక ప్రధాన పైపులైన్‌కు మరమ్మతులు జరిగినా లేదా సాంకేతిక సమస్యలు తలెత్తినా ఆయా ప్రాంతాల్లో సరఫరా పూర్తిగా నిలిచిపోతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు 'రింగ్ మెయిన్' వ్యవస్థ కీలకం కానుంది. దీనివల్ల ఒక మార్గంలో అంతరాయం కలిగినా, ఇతర వనరుల నుండి నీటిని మళ్లించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయవచ్చు. రాబోయే రెండేళ్లలో గోదావరి 2, 3 దశలు కూడా అందుబాటులోకి రానుండటంతో, ఈ రింగ్ మెయిన్ ద్వారా 24 గంటల పాటు సమాన ఒత్తిడితో నీటిని అందించడం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు.హైదరాబాద్ సిటీకి అంతరాయం లేని తాగునీటి సరఫరాను అందించేందుకు ప్రతిపాదించిన అత్యంత కీలకమైన పైపులైన్ నెట్‌వర్క్‌ను 'రింగ్ మెయిన్' అని పిలుస్తారు. ప్రధానంగా హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ఈ ప్రధాన పైపులైన్‌ను ఒక వలయంలా ఏర్పాటు చేస్తారు. ఇది నగరంలోని పలు ప్రాంతాలను కలుపుతూ ఉండే ప్రత్యేక పైపులైన్లతో అనుసంధానమై ఉంటుందిసాధారణంగా ఏదైనా ఒక ప్రధాన పైపులైన్ దెబ్బతింటే ఆ ప్రాంతానికి నీటి సరఫరా నిలిచిపోతుంది. కానీ, ఈ రింగ్ మెయిన్ వ్యవస్థ అందుబాటులోకి వస్తే, ఒక దిశలో మరమ్మతులు జరుగుతున్నప్పటికీ, వలయంలా ఉన్న ఇతర పైపులైన్ల ద్వారా నీటిని మళ్లించి నిరంతరాయంగా సరఫరా చేయడానికి వీలుంటుందని అధికారులు ప్లాన్ చేశారు. దీనివల్ల నగరవ్యాప్తంగా నీటి పంపిణీలో ఎలాంటి అవాంతరం లేకుండా నియంత్రించవచ్చు. హైదరాబాద్ నగరానికి ప్రస్తుతం రోజుకు సుమారు 600 మిలియన్ గ్యాలన్లు పైగా నీటి అవసరం ఉంది. కృష్ణా (మూడు దశలు), గోదావరి (మొదటి దశ) ద్వారా మెజారిటీ అవసరాలు తీరుతున్నాయి. రిజర్వాయర్లు నిర్మాణం: రింగ్ మెయిన్ ప్రాజెక్టులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి కీలక ప్రాంతాల్లో భారీ స్టోరేజ్ రిజర్వాయర్లను నిర్మిస్తున్నారు. ఇది భవిష్యత్తులో పెరిగే జనాభా అవసరాలకు అనుగుణంగా నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుంది.

# సిసిఆర్‌సి కార్డు ఉన్నా 'అన్నదాతా సుఖీభవ'కు దూరం

బూర్జ : కౌలు రైతులను అన్నదాతా-సుఖీభవ పథకానికి ప్రభుత్వం దూరం చేసింది. ప్రస్తుతం పంట సాగు హక్కుదా రుల పత్రం (సిసిఆర్‌సి కార్డు) ఉన్న వారు, గతంలో రైతు భరోసా అందుకున్న వారు సైతం ఇప్పుడు ప్రభుత్వ సాయానికి నోచుకోలేకపో తున్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేసినా ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం వారిని పరిగణనలోకి తీసుకోలేదు. కార్డుల జారీ ప్రక్రియ పూర్తి కాలేదనే సాకుతో వారికి ఈ పథకాన్ని వర్తింపజేయడం లేదు. కౌలు కార్డులు దక్కినా, దాని ఫలితం మాత్రం కౌలు రైతులు పొందలేకపోతున్నారు. విత్తనాల పంపిణీ దాదాపు పూర్తయిన తర్వాత కార్డులు ఇవ్వడం వల్ల ప్రయోజ నం లేకుండా పోతోంది. బ్యాంకు రుణాలూ దక్కడం లేదు. భూ యజమానులు అప్పటికే ఆ భూమిపై రుణం తీసుకోవడంతో కౌలు రైతులకు బ్యాంకర్లు రుణం మంజూరు చేయడం లేదు. రాష్ట్ర వ్యాప్తం గా ఈ ఏడాది పది లక్షల మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులను జారీచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.జూన్ రెండో వారంలో కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టింది. ఇప్పటివరకు మొత్తం 4,58,987 మందికి జారీ అయ్యాయి. సర్వే నంబర్లు ఆధారంగా 2,86,383 మందికి, భూ సమగ్రసర్వే జరిగిన చోట ల్యాండ్ పార్శిల్ మ్యాప్ ఆధారంగా 1,72,604 మందికి అందించింది. కౌలు రైతులను గుర్తించి సిసిఆర్ సి కార్డుల జారీని సులభతరం చేస్తామని చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన పంట సాగు హక్కుదారుల చట్టం-2019నే యథాతథంగా అమలు చేసింది. దీంతో, భూ యజమానుల దయాదాక్షిణ్యంపైనే కార్డుల జారీ ప్రక్రియ సాగుతోంది. తమ భూమిపై భవిష్యత్తులో కోర్టులకు వెళ్తారన్న భయం, పిఎం కిసాన్, రైతు భరోసా, అన్నదాతా సుఖీభవ వంటి పథకాలు తమకు రావనే ఉద్దేశంతో అంగీకార పత్రాలపై సంతకాలు చేసేందుకు చాలాచోట్ల భూ యజమానులు అంగీకరించలేదు.వ్యవసాయం గిట్టుబా టు కాకపోవడంతో ఒకట్రెండు ఎకరాల భూమి ఉన్న రైతుల్లో కొందరు తమ భూములను కౌలుకి ఇచ్చి వలస వెళ్లిపోతు న్నారు. ఆధార్ కార్డు, పాస్ పుస్తకం కాపీలు ఇవ్వడానికి, రాతపూర్వక సమ్మతి తెలపడానికి వారు అక్కడి నుంచి ఇక్కడికి రావడానికి ఇష్టపడడం లేదు. అధిక శాతం జిల్లాల్లో సగం మందికి కూడా అందని వైనం: చాలా జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంలో సగం మందికి కూడా కార్డులు అందలేదు. తూర్పుగోదావరి జిల్లాలో 1.10 లక్షల మం దికి కార్డులు జారీ చేయాలనేది లక్ష్యం కాగా, ఇప్పటివరకూ 4,63,595 మందికి మాత్రమే అందింది.

# కాలుష్య కోరల్లో సిటీ శివార్లు



వ్యర్థ జలాలతో నిండిపోతున్న ఖాళీ స్థలాలు

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ శివార్లు మరింత విస్తరిస్తున్నా యి. అంతే వేగంగా శివారు ప్రాంతాల్లో పెద్ద పెద్ద రెస్టారెంట్లు, హోటళ్లు, పబ్‌లు వెలుస్తున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లు, కన్వెన్షన్ హాళ్ల నుంచి ఆహార వ్యర్థాలతో పాటు వ్యర్థ జలాలు కూడా భారీ మొత్తంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. వ్యర్థాలను ప్రాసెసింగ్ చేయకుండా ఇష్టారీతిన బహిరంగ ప్రదేశాల్లోకి వదులుతున్నారు. ఎక్కడా నిబంధనలు పాటించకుండా పరిసర ప్రాం తాలను కలుషితం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెం ట్లు వదులుతున్న వ్యర్థాలతో పరిసరాలన్నీ మురుగుతో నిండిపోతున్నా యి. దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతూ పరిసర ప్రజల తో పాటు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హోట ళ్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, పబ్‌ల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా భూమి, గాలి కాలుష్యానికి పాల్పడుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి, పురపాలక శాఖల అధికారులు కనీస తనిఖీలు నిర్వహించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. కోట్లాది రూపాయలతో ఏర్పాటుచేసిన హోటళ్లలో కనీసం ఎస్టీపీలు,సెప్టిక్ ట్యాంకులు నిర్మించు కోవడం లేదు. సెప్టిక్ ట్యాకులు, ఎస్టీపీలు లేకున్నా సంబంధిత అధికా రులు నిర్వహణకు అనుమతులెలా ఇచ్చారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ మహానగరం మరింతగా విస్తరించింది. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పరుగులు పెట్టడంతో రియల్ ఎస్టేట్ రంగం ఉరకలేసింది. దీంతో నగరం నలువైపులా గణనీయంగా విస్తరించింది. ఈ నేపథ్యంలో శివారు ప్రాంతాల్లో హైరేజ్ అపార్ట్‌మెంట్లు, వరల్డ్ క్లాస్ రెస్టారెంట్లు, రిసార్ట్స్ ఏర్పాటు ఊపందుకోవడంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం శివార్లలోకి నాలా కనెక్షన్ అవసరం లేదని, ఎక్కడికక్కడ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. దీంతో శివారు ప్రాంతాల్లోని అన్ని బహుళ అంతస్తుల్లో ఎస్టీపీలను నిర్మించుకుంటున్నారు. అదేవిధంగా హోటళ్లు, రెస్టారెంట్లలో కూడా ఎస్టీపీలు నిర్మించుకుని వ్యర్థాలను ప్రాసెస్ చేయాలని ప్రభుత్వ అధికారులు ఆదేశించారు. కానీ కొంతమంది అక్రమార్కులు హోట ళ్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, పబ్బుల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేసుకోకుండా పైపుల ద్వారా వ్యర్థాలను చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాల్లోకి వదులుతున్నారు.

# ఏపీలో భారీగా పుల్లరిన్ నిక్షేపాలు

కడప: రాయలసీమను రతనాలసీమ గా పేర్కొంటారు. ఖనిజ స ంపదకు పెట్టింది పేరు కూడా. అందుకే ఖనిజాల కాణాచి అంటా రు.చిత్తూరు, కర్నూలు,కడప, అనంతపురం జిల్లాల్లో ఖనిజ నిక్షేపాలు అధికం. రాయలసీమలో దొరికే ఖనిజ నిక్షేపాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయని.. ఇది అత్యంత విలువ చేసే గని అని అమెరికా పరిశోధ నల్లో తేలినట్లు ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా తిరుపతి జిల్లాలో ని మంగంపేట బెరైటీస్ గనుల్లో అరుదైన పుల్లరిన్ ఖనిజా నిక్షేపాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలినట్లు సమాచారం. నానో టెక్నాలజీకి కీలకమైన పుల్లరిన్ వెలికి తీస్తే దేశ భవిష్యత్తే మారిపో తుంది. ప్రస్తుతం దీనిపైనే పెద్ద చర్చ నడుస్తోంది.సుమారు 18సం వత్సరాల కిందట మంగంపేటగనుల్లో భారీగా పుల్లరిన్ నిక్షేపాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అప్పటినుంచి లోతైన అధ్యయనం కొనసా గుతోంది. పుల్లరిన్ అనేది కార్బన్ మిళితమైన ఓ పదార్థం. గోళ, స్థూపాకార ఆకృతుల్లో ఉండే ఖనిజం. అయితే ఇది ఉక్కు కంటే దృఢత్వంలో 2005 రెట్లు ఎక్కువ. పది రెట్లు తేలికైంది కూడా. అ ందుకే అమెరికాలోతైన పరిశోధనలు చేపట్టింది. మిగతా దేశాలు



సైతం ఇప్పుడు అదే పనిలో ఉన్నాయి. మంగంపేట బెరైటీస్ గని పరిసరాల్లో మొత్తం 156 ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నమూనాలు సేకరించిపరీక్షించారు. భువనేశ్వర్ లోని ఐఎంఎంటీబృందం సైతం ఇక్కడ నమూనాలను సేకరించింది. కానీ తరువాత ఎందుకో సైలెం ట్ అయింది.పుల్లరిన్ అనేది ప్రత్యేక ఖనిజం. ఎన్నో రకాల ప్రయో జనాలు దీని సొంతం. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, పిడుగుపాటు నుంచి రక్షణకు విమానాలకు పైపూతగా దీనిని వాడుతారు.

# సైబర్ దాడి వ్యూహం..

న్యూఢిల్లీ, జనవరి 16,: ట్రిగర్ జారలేదు, గుండు బయల్దేరలేదు, మిసైల్ ప్రయోగం జరగలేదు. అయినా వెనెజువెలాలో పూర్తి యుద్ధం జరిగి ముగిసింది. అమెరికా విమానాలు ఎగరకుండా, రాడార్లు మౌనంగా మారాయి.అధ్యక్షుడు మదురో దంపతులు అదుపులోకి రాలేదు. ఇది సైబర్ యుద్ధం ? నాలుగు సంప్రదాయ యుద్ధాలకు (నేల, ఆకాశ, సముద్ర, స్పేస్) ఐదవ అధ్యాయం. ప్రపంచ యుద్ధ చరిత్రలో కొత్త అధ్యాయం రాసిన ఈ ఘటన ప్రతి దేశానికి పాఠాలు చెబుతోంది. వెనెజువెలా విద్యుత్ గుర్రం గురీ డ్యామ్ సూపర్ విజరీ సిస్టమ్ మొదట లక్ష్యం. రెండు కీలక టార్గెట్లతో మొత్తం విద్యుత్ సరఫరా కట్ అయింది. మిలటరీ అంధకారంలో మునిగింది. రాడార్లు ఆఫ్, ఎయిర్‌ఫోర్స్ ఇన్వర్టర్లపై ఆధారపడింది. ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ కూడా నిలిచిపోయింది. టెలిఫోన్లు పనిచేయలేదు, సమాచార బదిలీ ఆగిపోయింది. రాడార్లు రీబూట్ అయ్యే ముందే 150 అమెరికా విమానాలు దేశంలోకి చేరాయి.ఇది ఒక్కరోజు ఆపరేషన్ కాదు. 10?15 ఏళ్లుగా అమెరికా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ చిప్స్‌లో మాల్‌వేర్ ఏర్పాటు చేసింది. ఎప్పుడు కావాలంటే ఆ సిస్టమ్ షట్‌డౌన్ చేసే సామర్థ్యం కలిగింది. వెనెజువెలా చిప్స్ ఆధారంగా ఉండటం వల్ల వారి ప్రత్యేక రక్షణ లేకపోయింది. దొంగల మార్గాలు, సైనిక కదలికలు అన్నీ అమెరికాకు తెలిసాయి. యుద్ధ సమయంలో విద్యుత్ అంతరాయం తప్పనిసరి. సోలార్, జనరేటర్లు సిద్ధంగా ఉండాలి. విదేశీ చిప్స్, సాఫ్ట్‌వేర్‌లో బ్యాక్‌డోర్ ఉండే అవకాశం. స్వదేశీ సాంకేతికతపై ఆధారపడాలి. సైబర్ దాడులకు తట్టుకునే ఆల్టర్నేటివ్ నెట్‌వర్క్‌లు అవసరం

# మరో ఎంపీకి కేంద్ర మంత్రి పదవి..

విజయవాడ: కేంద్ర మంత్రివర్గ విస్తరణ పై ఊహాగానాలు వస్తున్నాయి. త్వరలో ప్రధాని నరేంద్ర మోడీ క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ జరుపుతారని ప్రచారం నడుస్తోంది. వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిజెపి నేతలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. మిత్రపక్షాలకు సైతం పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తారని కూడా పొలిటికల్ సర్కిల్లో టాక్ నడుస్తోంది. అందులో భాగంగా ఏపీలో తెలుగుదేశం పార్టీకి మరో మంత్రి పదవి ఖాయమని సమాచారం. ఇప్పటికే ఆ పార్టీకి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు ఏపీ నుంచి. ఏపీ నుంచి బిజెపికి ఒక మంత్రి పదవి ఉంది. అయితే జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉండగా.. ఒక మంత్రి పదవి కూడా కేటాయించలేదు. అయితే ఇప్పుడు జనసేనకు కాకుండా టిడిపికి మరో పదవి ఇస్తారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా ఓ సీనియర్ నాయకుడికి ఆ బాధ్యతలు ఇవ్వనున్నట్లు సమాచారం. ఏపీ నుంచి ఎన్డీఏ తరపున 21 మంది ఎంపీలు గెలిచారు. అందులో 16 మంది తెలుగుదేశం పార్టీ నుంచి.. బిజెపి నుంచి ముగ్గురు? జనసేన నుంచి ఇద్దరు గెలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు ఎంపీలకు మాత్రమే పరిమితం అయింది. టిడిపి నుంచి శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రి పదవి దక్కింది. కీలకమైన పౌర విమానయాన చూస్తున్నారు ఆయన. గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ సైతం కేంద్రమంత్రి అయ్యారు. తొలిసారిగా గుంటూరు నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. అయినా సరే ప్రధాని మోదీ తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు. మరోవైపు నరసాపురం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ. ఆయనకు అనూహ్యంగా కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. వాస్తవానికి బిజెపి తరఫున రాజమండ్రి నుంచి గెలిచిన పురందేశ్వరికి కానీ.. అనకాపల్లి నుంచి గెలిచిన సీఎం రమేష్ కు కానీ క్యాబినెట్ పదవి దక్కుతుందని అంతా భావించారు. కానీ అనూహ్యంగా భూపతి రాజు శ్రీనివాస్ వర్మ దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు బిజెపికి ఏపీ నుంచి మరో మంత్రి పదవి వస్తుందంటే కచ్చితంగా పురందేశ్వరి, సీఎం రమేష్ మధ్య గట్టి పోటీ ఉంటుంది.జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. మచిలీపట్నం నుంచి బాలశౌరి, కాకినాడ నుంచి మరొకరు గెలిచారు.





## మెగా హీరోల దూకుడు.. మూడు సినిమాలతో 900 కోట్ల బిజినెస్

తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం మెగా హీరోల హవా కొనసాగుతోంది. వరుస విజయాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ మెగా ఫ్యామిలీ హీరోలు మరోసారి తమ స్టార్ పవర్‌ను నిరూపిస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్ నటించిన తాజా చిత్రాలు భారీ వసూళ్లు నమోదు చేయడంతో మెగా అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ఒక్కో హీరో ఒక్కో స్టైల్‌లో ప్రేక్షకులను అలరిస్తూ, రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. 2025లో విడుదలైన ఓజీ ద్వారా పవన్ కళ్యాణ్ అభిమానులకు సరికొత్త అనుభూతిని అందించారు. స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో కనిపించిన పవన్, తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.తెలుగు వార్తలు సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, పవన్ లుక్, డైలాగ్స్ అభిమానుల్లో భారీ క్రేజ్‌ను తీసుకువచ్చాయి. విడుదల అనంతరం ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి పవన్ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.ఇక మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సంక్రాంతి బరిలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. 70 ఏళ్ల వయసులోనూ తన ఫిట్‌నెస్, ఎనర్జీ, కామెడీ టైమింగ్‌తో చిరంజీవి మరోసారి ప్రేక్షకులను మెప్పించారు. కొత్త లుక్‌తో తెరపై కనిపించిన ఆయనకు అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం కూడా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి సంక్రాంతి సీజన్‌లో భారీ విజయంగా నిలిచింది. ఇక ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న చిత్రం పెద్ది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఈ స్పోర్ట్స్ ఎమోషనల్ డ్రామాలో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత భావోద్వేగభరితమైన పాత్రల్లో ఒకటి పోషించారు. సినిమాలో చరణ్ నటన, పాత్ర కోసం చేసిన కష్టం ప్రేక్షకులను ఆకట్టుకుంది. భావోద్వేగ సన్నివేశాల్లో ఆయన ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఇప్పటికే రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ చిత్రం, త్వరలోనే రూ.400 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తంగా పవన్ కళ్యాణ్ 'ఓజీ', చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', రామ్ చరణ్ 'పెద్ది' చిత్రాలు కలిసి రూ.900 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇటీవల కాలంలో టాలీవుడ్ ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య ఈ భారీ విజయాలు పరిశ్రమకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభాస్‌తో ధురంధర్ దర్శకుడు ఆదిత్య ధర్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, పాన్ ఇండియా దర్శకుడు ఆదిత్య ధర్ కలయికపై వార్తలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. సోషల్ మీడియాలో ఈ కాంబినేషన్ గురించి ప్రచారం జోరుగా సాగుతోంది. కానీ ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. వాళ్లిద్దరూ కలిశారనేది నిజం. కొన్ని ఐడియాస్ షేర్ చేసుకున్నారనేది కూడా నిజం. కానీ ఈ కాంబినేషన్ పై ఎలాంటి కన్ ఫర్మేషన్ లేదు. ఇదే విషయాన్ని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభాస్ ప్రస్తుతం వరుసగా పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఓవైపు దర్శకుడు సందీప్ వంగాతో స్పిరిట్ షూటింగ్ జరుగుతోంది. మరోవైపు ఫౌజీ సెట్స్ పై ఉంది. వాటితో పాటు కల్కి-2 సినిమా పనులు కూడా కొనసాగుతున్నాయి. అనంతరం సలార్-2 కూడా లైన్‌లో ఉంది. ఇలాంటి బిజీ షెడ్యూల్ మధ్య ప్రభాస్ మరో కొత్త ప్రాజెక్ట్‌కు కాల్షీట్లు కేటాయించే పరిస్థితి లేదు. ఇక ఆదిత్య ధర్ విషయానికి వస్తే.. ఆయనకు ఇప్పటికే జియోతో మరో చిత్రానికి కమిట్‌మెంట్ ఉంది. జీ స్టూడియోస్ కూడా ఆయనతో కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా ఓటీటీలో విడుదలైన ధురంధర్-2 (ది రివెంజ్) రికార్డ్ వ్యూస్ తో దూసుకుపోతోంది. రణ్వీర్ సింగ్ హీరోగా వచ్చిన ఈ ఫ్రాంచైజీ ఆల్ టైమ్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. అందువల్ల ప్రభాస్ -- ఆదిత్య ధర్ కాంబినేషన్ పై ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. వీళ్ల మధ్య ఎలాంటి కథా చర్చలు జరగలేదు. కానీ కొన్ని నిర్మాణ సంస్థలు మాత్రం వీళ్లను కలిపే ప్రయత్నం చేస్తున్నాయన్నది మాత్రం నిజం.



## సూర్య '50'వ సినిమా టాలీవుడ్ డైరెక్టర్‌తోనేనా? హాట్ టాపిక్‌గా ఆ క్రేజీ కాంబినేషన్!

కోలీవుడ్ వర్గాల్లో ఇప్పుడు ఒక ఆసక్తికరమైన వార్త హల్‌చల్ చేస్తోంది. వైవిధ్యభరితమైన పాత్రలతో దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ సంపాదించుకున్న స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఇటీవలే 'కరుప్పు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, తన నటనతో విమర్శకుల ప్రశంసలు సైతం దక్కించుకుని మంచి జోష్‌లో ఉన్నారు సూర్య. ఈ ఉత్సాహంతోనే ఆయన తన తదుపరి చిత్రాలను శరవేగంగా పూర్తి చేసే పనిలో పడ్డారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తన 46వ చిత్రమైన 'విశ్వనాథ్ అండ్ సన్స్' షూటింగ్‌ను ముగించుకుని, విడుదలకు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు చిత్రబృందం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా విడుదలైన వెంటనే సూర్య ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా తన 47వ ప్రాజెక్టును పట్టాలెక్కించబోతున్నాడు. క్రేజీ డైరెక్టర్ జీతూ మాధవన్ దర్శకత్వంలో 'సూర్య 47' సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రంతో పాటు సూర్య ఫ్యూచర్ లైనప్‌లో టాలెంటెడ్ డైరెక్టర్లు పా రంజిత్, టి.జె.జ్ఞానవేల్ వంటి ప్రముఖ దర్శకులు కూడా లైన్‌లో ఉన్నారు. వీరితో చేయబోయే సినిమాలు కూడా విభిన్నమైన జోనర్లలో ఉండబోతున్నాయని సమాచారం. అయితే వీటన్నింటికంటే ముఖ్యంగా ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో సూర్య కెరీర్‌కు సంబంధించిన ఒక ల్యాండ్‌మార్క్ మూవీ గురించిన చర్చ చాలా బలంగా నడుస్తోంది. సూర్య సినీ ప్రస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన, మైల్‌స్టోన్ లాంటి 50వ చిత్రాన్ని (రాబతీఅఖ 50) టాలీవుడ్ టాప్ కమర్షియల్ మాస్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కించబోతున్నారనే టాక్ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో జోరుగా వినిపిస్తోంది. అనిల్ రావిపూడి చెప్పిన ఒక వినూత్నమైన కమర్షియల్ లైన్ సూర్యకు విపరీతంగా నచ్చిందని, అందుకనే ఈ మైల్‌స్టోన్ ప్రాజెక్ట్‌ను ఆయనకు అప్పగించే ఆలోచనలో సూర్య ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన చర్చలు ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్నాయని, అన్నీ కుదిరితే త్వరలోనే ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




## నాని 'ది ప్యారడైజ్' షూటింగ్ ఆలస్యం.. రెండు పార్టులుగా ప్లాన్ చేస్తున్నారా?

టాలీవుడ్ స్టార్ నటుడు నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన భారీ చిత్రం 'ది ప్యారడైజ్'. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'దసరా' తర్వాత వస్తున్న సినిమా కావడంతో, ఈ ప్రాజెక్ట్‌పై ప్రకటన వచ్చిన మొదటి రోజు నుంచే అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రంలో నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. అయితే, ప్రస్తుతం ఈ సినిమా చుట్టూ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. సినిమా షూటింగ్ ఊహించిన దానికంటే ఎక్కువగా ఆలస్యం అవుతుండడం, మరోవైపు సినిమాపై ఉన్న హైప్ క్రమంగా తగ్గే ప్రమాదం ఉందనే ఆందోళన అభిమానుల్లో వ్యక్తమవుతుండడమే దీనికి ప్రధాన కారణం. సాధారణంగా నాని సినిమాలు చాలా వేగంగా, పక్కా ప్లానింగ్‌తో పూర్తవుతుంటాయి. కానీ, 'ది ప్యారడైజ్' విషయంలో మాత్రం కథ వేరేలా కనిపిస్తోంది. అనుకున్న సమయానికి సినిమా పూర్తి కాకపోవడం నాని అభిమానులను సైతం తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎందుకంటే, ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి నాని గానీ, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల గానీ, లేదా ఈ చిత్రంలోని ఇతర ముఖ్య నటీనటులు గానీ మరే ఇతర కొత్త సినిమాకూ కమిట్ అవ్వలేదు. అందరూ పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే తమ దృష్టిని కేంద్రీకరించారు. అయినప్పటికీ, గత కొన్ని నెలలుగా నిరంతరాయంగా షూటింగ్ జరుగుతున్నా, ఇంకా దాదాపు రెండు నెలలకు పైగానే టాకీ పార్ట్ మరియు మేజర్ యాక్షన్ షెడ్యూల్స్ బ్యాలన్స్ ఉన్నాయనే సరికొత్త రూమర్స్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తున్నాయి. ఈ సుదీర్ఘమైన షూటింగ్ షెడ్యూల్స్ వెనుక ఉన్న అసలు కారణాలపై ఇప్పుడు సరికొత్త ఊహాగానాలు మొదలయ్యాయి. ఇన్ని రోజులుగా చిత్రీకరణ జరుపుకుంటుందంటే, 'ది ప్యారడైజ్' చిత్రాన్ని ఒకేసారి రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## మొదటి వారంలోనే రూ.345 కోట్లు.. రూ. 400 కోట్ల దిశగా రామ్ చరణ్ 'పెద్ది'

రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా, గత వారం భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి వచ్చింది. విడుదలకు ముందు నుంచే ఈ సినిమాపై ఉన్న క్రేజ్ కారణంగా, బుధవారం సాయంత్రం ప్రదర్శించిన పెయిడ్ ప్రీమియర్స్ నుంచే ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్, బ్లాక్ బస్టర్ రివ్యూస్ సొంతం చేసుకోవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి ఓపెనింగ్స్‌ను నమోదు చేసింది. ఆ అద్భుతమైన ఊపును అలాగే కొనసాగిస్తూ.. ఇప్పుడు ఈ చిత్రం విజయవంతంగా మొదటి వారం రన్‌ను పూర్తి చేసుకుని థియేటర్ల దగ్గర రియల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక కలెక్షన్ల విషయానికి వస్తే, 'పెద్ది' కేవలం మొదటి వారంలోనే ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 345 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ కెరీర్‌లోనే సోలో హీరోగా ఇది బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. 'ఆర్ఆర్ఆర్' వంటి మల్టీస్టారర్ చిత్రం తర్వాత చరణ్ సత్తాను ఒంటరిగా బాక్సాఫీస్ వద్ద నిరూపించిన చిత్రమిదేనని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ఎక్కడా తగ్గకుండా చాలా వేగంగా 400 కోట్ల మార్కు వైపు దూసుకుపోతోంది. లాంగ్ రన్‌లో ఈ చిత్రం ఇంకెన్ని వందల కోట్ల క్లబ్‌లో చేరుతుందో, ఎక్కడ ల్యాండ్ అవుతుందో చూడాలని ఇండస్ట్రీ వర్గాలు ఎంతో ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌కు తోడు, ఆయన సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించి తన నటనతో, గ్లామర్‌తో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే సీనియర్ నటుడు జగపతి బాబు, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ తమదైన సాలిడ్ మరియు వైవిధ్యమైన పాత్రల్లో నటించి సినిమాకు మరింత బలాన్ని చేకూర్చారు. ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాకు ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (దీ+వీ) సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వచ్చిన ఈ చిత్రం చరణ్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.




Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com